
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
శనివారం 11 అక్టోబరు 2025

నకిలీ మద్యంపై టీడీపీ అధిష్టానం ఆరా

- రంగంలోకి ఇద్దరు సభ్యుల బృందం
- నియోజకవర్గంలో పర్యటన
- వాస్తవాలు సేకరించి.. నివేదిక



(రాయచోటి-ఆంధ్రజ్యోతి): ములకలచెరువులో గత వారంలో బయటపడిన నకిలీ మద్యం వ్యవహారం కూటమి ప్రభుత్వాన్ని కుదిపేసింది. ఇప్పటికే గత ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంలో వైసీపీకి చెందిన ముఖ్యనాయకులు జైళ్లకు వెళ్లి.. ఆత్మరక్షణలో ఉండగా.. ఆ పార్టీకి ఈ నకిలీ మద్యం తయారీ వ్యవహారం అందివచ్చిన ఆయుధంలా మారింది. టీడీపీకి చెందిన కొందరు నాయకుల ధనదాహం వల్ల ఒక్కసారిగా పార్టీకి చెడ్డపేరు వచ్చింది. సాక్షాత్తూ ఈ వ్యవహారంలోకి కొందరు బడా నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఆయన సమీప బంధువులు, సన్నిహితులు, ఆయన దగ్గర పనిచేసే వాళ్లే ఉండడంతో జిల్లాలో ప్రత్యేకించి తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ పరువుపోయిందనే చెప్పవచ్చు. 16 నెలల కూటమి ప్రభుత్వానికి మాయని మరకగా మిగిలిన ఈ సంఘటనను పార్టీ అధిష్టానం తీవ్రంగా పరిగణించింది. ఆరోపణల నేపథ్యంలోనే.. తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు సురేంద్రనాయుడులను టీడీపీ నుంచి సస్పెండు చేసింది. అంతటితో ఆగకుండా.. ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉందో ? తేల్చేపనిలో పడింది.

ఎవరెవరున్నారు ?

నకిలీ మద్యం విషయంలో ఎవరెవరున్నారని తేల్చేందుకు మూడు రోజుల కిందట ఇరువురు సభ్యుల పరిశీలకుల బృందం నియోజకవర్గం మొత్తం పర్యటించి పలువురితో మాట్లాడినట్లు సమాచారం. తొలుత ఎక్సైజ్ అధికారులు 14 మందిపై కేసులు నమోదు చేయగా, ప్రస్తుతం అది 23కు చేరుకుంది. రాబోయే రోజుల్లో కేసులో ప్రధాన నిందితులు అరెస్టు అయ్యే నేపథ్యంలో ఆ సంఖ్య మరింత పెరగవచ్చని తెలుస్తోంది. ఈ నిందితుల జాబితాలో బయట ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కాకుండా.. స్థానికులు దాదాపు టీడీపీకి చెందిన వారే కావడం గమనార్హం. ఇప్పటికి జయచంద్రారెడ్డి, ఆయన బావమరిది గిరిధర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి పీఏ రాజేష్, జయచంద్రారెడ్డి ఇంట్లో పని చేసే వ్యక్తులు మాత్రమే నిందితులుగా ఉన్నారు. అయితే ఈ నకిలీ మద్యం స్కామ్ వెనుక.. గత 16 నెలలుగా జయచంద్రారెడ్డితో అన్ని వ్యవహారాల్లోనూ క్రియాశీలకంగా వ్యవహరించిన తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన నాయకులు ఉన్నట్లు ప్రచారంలో ఉంది. ఈ నకిలీ మద్యంలో తిలా పాపం.. తలా పిడికెడు అనే చందంగా వాటాలు పంచుకున్నట్లు ఇరువురు సభ్యుల పరిశీలకుల బృందానికి పలువురు చెప్పినట్లు తెలుస్తోంది. కాగా ఎక్సైజ్ అధికారులను, ఇతర శాఖలకు చెందిన అధికారులను అజమాయిషీ చేసే శక్తి స్థానికంగా ఉన్న నాయకులకు ఉండదని, బలమైన వ్యక్తుల జోక్యంతోనే.. నాలుగు నెలల పాటు నకిలీ మద్యం తయారీ, విక్రయాలు నిరాటంకంగా సాగినట్లు పలువురు చెప్పినట్లు తెలుస్తోంది. కేవలం నకిలీ మద్యం వ్యవహారమే కాకుండా.. నియోజకవర్గంలో ఇసుక, మట్టి అక్రమ రవాణా వెనుక ఎవరెవరు టీడీపీ నాయకులు ఉన్నారో చెప్పినట్లు సమాచారం. వీటితో పాటు దాడులు, దౌర్జన్యాలు, అక్రమాలపైనా సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. బి.కొత్తకోట మండలంలో కొందరు దళితుల భూములు ఆక్రమించారని, కురబలకోట మండలం కడప-బెంగుళూరు జాతీయ రహదారి ముదివేడు పంచాయతీ సర్వే నంబరు 389/1లో దళితులకు చెందిన సుమారు రూ.20కోట్లు విలువ చేసే భూమిని కేవలం రూ.1.13 కోట్లకు కాజేసిన విషయం కూడా పరిశీలకుల దృష్టికి తెచ్చినట్లు సమాచారం. నకిలీ మద్యం కేవలం తంబళ్లపల్లె మండలంలోనే కాకుండా.. రాయచోటి నియోజకవర్గంలోని పలు బెల్టుషాపులకూ సరఫరా చేసినట్లు పరిశీలకులు గుర్తించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో సదరు పరిశీలకుల బృందం తంబళ్లపల్లె నియోజకవర్గంలో సేకరించిన విషయాలను నివేదిక రూపంలో పార్టీ అధిష్టానానికి చేర్చనున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ విషయమే జిల్లా టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా ఉంది.



నకిలీ మద్యం వ్యవహారంలో పట్టుబడిన నిందితులతో ఎక్సైజ్ పోలీసులు (ఫైల్ ఫొటో)

రాజేష్‌ను పట్టుకునేదెలా ?

- వారం రోజులుగా గాలిస్తున్న ప్రత్యేక బృందాలు
- అయినా దొరకని ఆచూకీ

రాయచోటి/ములకలచెరువు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసులో కీలక నిందితుడు, జయచంద్రారెడ్డి వ్యక్తిగత సహాయకుడు రాజేష్‌ను పట్టుకునేదెలా?. ఇదీ ప్రస్తుతం ఈ కేసును విచారిస్తున్న ఎక్సైజ్ పోలీసుల ముందున్న పెద్ద ప్రశ్న. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలగించిన ఈ కేసులో నిందితులందరూ అరెస్టు అయితే తప్పా విచారణ పూర్తి కాదు. సూత్రధారులు, పాత్రదారులు ఎవరో బయటపడదు. గత శుక్రవారం ఈ నకిలీ మద్యం తయారీ కేంద్రంపై ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో పదిమందిని ఆ రోజే అదుపులోకి తీసుకున్నారు. కేసులో ఏ5గా ఉన్న రాజేష్ మాత్రం ఎక్సైజ్ పోలీసులకు దొరక్కుండా.. తప్పించుకున్నాడు. ఈ సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో.. ఎక్సైజ్ అధికారులు కూడా రాజేష్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పలుచోట్ల గాలించారు. రాయచోటిలోని ఆయన ఇంటి వద్దా.. అతను ఎక్కడ తలదాచుకుని ఉంటాడో ? అని అనుమానం ఉన్న ప్రతి చోటా వెతికారు. అయినా అతను దొరకలేదు. బెంగుళూరుకు పారిపోయి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతను నకిలీ మద్యం స్కామ్‌లోనే కాకుండా.. జయచంద్రారెడ్డికి బినామీగా అనేక వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజేష్ అరెస్టు అయితే.. జయచంద్రారెడ్డి చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకుంటుందని చెప్పవచ్చు.

నిందితుల కస్టడీ పిటీషన్ 13కు వాయిదా

నకిలీ మద్యం తయారీ కేసులో ఇప్పటికే అరెస్టు అయి మదనపల్లె సబ్‌జైలులో ఉన్న 10 మంది నిందితులను కస్టడీకి ఇవ్వాలని ఈ నెల 7న ఎక్సైజ్ అధికారులు తంబళ్లపల్లె కోర్టులో పిటిషన్ వేశారు. నకిలీ మద్యం తయారీ, సరఫరాలకు సంబంధించి ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేసి ఈ నెల 4న విశాఖపట్నానికి చెందిన సయ్యద్‌హాజీ, వాహన డ్రైవర్ బాలరాజు, తమిళనాడుకు చెందిన మనిమారన్, ఆనందన్, సూర్య, సురేష్, ఒరిస్సాకు చెందిన మిథున్, ఆనంద్‌దాస్, పీటీఎం మండలం కమ్మవారిపల్లెకు చెందిన కట్టా సురేంద్రనాయుడు, రంగసముద్రానికి చెందిన బెల్ట్‌షాపు నిర్వాహకుడు నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి నిందితులను విచారించి పూర్తి వివరాలు రాబట్టాల్సి ఉందని, మూడు రోజుల పాటు 10 మందిని కస్టడీకి ఇవ్వాలని పిటీషన్‌లో పేర్కొన్నారు. తంబళ్లపల్లె జడ్జి ఉమర్ ఫరూక్ నిందితులకు నోటీసులు జారీ చేసి కస్టడీ పిటీషన్‌పై విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు. శుక్రవారం తంబళ్లపల్లె కోర్టులో కస్టడీ పిటీషన్ విచారణను జడ్జి ఈ నెల 13వ తేదీకి వాయిదా వేశారు. అయితే గురువారం కేసులో ఎ2 కట్టారాజు, ఏ12 కొడాలి శ్రీనివాసరావులను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తదుపరి విచారణ కోసం వీళ్లను కూడా కస్టడీకి కోరే అవకాశం ఉంది.

జీఎస్టీ తగ్గింపును వినియోగించుకోవాలి

- కలెక్టర్ నిశాంత్‌కుమార్



సెల్ఫీ బూత్ దగ్గర ఫొటో తీసుకుంటున్న కలెక్టర్

రాయచోటి(నేతాజీసర్కిల్), అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే జీఎస్టీ తగ్గింపును ప్రజలందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ సూచించారు. శుక్రవారం రాయచోటిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో జిల్లా వాణిజ్య పన్నుల శాఖ, పరిశ్రమలశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ వస్తువులకు జీఎస్టీ తగ్గింపుపై సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రభుత్వాలకు ఆర్థికంగా నష్టమైనప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా జీఎస్టీ తగ్గింపు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ఎలక్ట్రానిక్ వస్తువులైన ఫ్రిడ్జ్, మైక్రోవేవెన్, టీవీలు, వాషింగ్‌మిషన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ సెల్ఫీ బూత్ దగ్గర నిలబడి కలెక్టర్ సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వాణిజ్య పన్నులశాఖ అధికారులు, పరిశ్రమలశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



ఏఆర్ సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న ఎస్పీ

- ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

రాయచోటిటౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసుశాఖలో క్రమశిక్షణతో పాటు, సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బంది నుంచి వీక్లీ పరేడ్‌లో భాగంగా గౌరవవందనం స్వీకరించారు. అనంతరం నిర్వహించిన దర్బార్‌లో ఆయన ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ (ఫిజికల్ ఫిటెనెస్) సంక్షేమం, వృత్తి నైపుణ్యం అంశాలపై దృష్టి సారించి కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, యోగా, ధ్యానం, వ్యాయామం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటూ మరింత ఉత్సాహంతో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. అలాగే ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహన ఇన్సూరెన్స్ గడువుకు ఎప్పటికప్పుడు రెన్యూవల్ అయ్యేలా చూసుకోవాలని ఆదేశించారు. సిబ్బందిలో మానసిక ఉత్సాహం, ఉత్సాహాన్ని పెంచడానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్క ఏఆర్ సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించి రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా ఏఆర్ విభాగానికి ప్రత్యేక స్థానం కల్పించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఎస్కార్ట్ విధులు నిర్వహించే వారు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటాద్రి, ఆర్ఐ పెద్దయ్య, ఆర్ఎస్ఐలు, ఇతర ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు



ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాగా 'అన్నమయ్య'

- 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్



మీడియాతో మాట్లాడుతున్న లంకా దినకర్

రాయచోటి(నేతాజీసర్కిల్), అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాగా అన్నమయ్య జిల్లా ఎంపికకావడం అభినందనీయమని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకాదినకర్ పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతుల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రధాన మంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమంలో భాగంగా అక్టోబరు 11న దేశంలో 100 ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలను ఎంపిక చేస్తున్నారన్నారు. ఇందులో రాష్ట్రంలో నాలు గు జిల్లాలకు చోటు లభించగా, అందులో అన్నమయ్య జిల్లా ఒకటి కావడం సంతోష దాయకమని తెలిపారు. ఈ పథకానికి 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ఆరేళ్లపాటు ప్రతి ఏటా రూ.24 వేల కోట్లను కేటాయిస్తారన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి కనీసం ఒక జిల్లాను ఈ పథకానికి ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం ఉత్పాదకత పెంపు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటల మార్పు, సానుకూల వ్యవసాయ పద్ధతులను అనుకరించేలా చేయడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం పంట నిల్వకు అవసరమైన చర్యలు, నీటి వనరుల లభ్యతను పెంచడం, స్వల్ప, దీర్ఘకాలిక రుణాల లభ్యత అనే 5 లక్ష్యాలతో ఈ పథకం అమలవుతుందన్నారు. ఈ ప్రాంతం నుంచి రెండు, మూడు పర్యాయాలు పార్లమెంటుకు ఎంపికైన నాయకులు వారి ధనార్జన పెంచుకున్నారే తప్ప ప్రజల ఆర్థిక అవసరాలు పట్టించు కోలేదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు ఖతర్‌లో ఉద్యోగావకాశాలు

- నెలకు రూ.1.20 లక్షల జీతం
- దరఖాస్తుకు రేపే ఆఖరు రోజు
- రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ప్రకటన

కలికిరి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మైనారిటీ వర్గాలకు చెందిన యువతకు ఖతర్ రాజధాని దోహాలో హోమ్‌కేర్ నర్సు ఉద్యోగాలకు నిరుద్యోగ యువతకు అవకాశాలున్నాయని కడప, అన్నమయ్య జిల్లాల ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు షేక్ హిదయతుల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులు ఈ నెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీకులు మతాలకు చెందిన పురుషులు, మహిళలు అర్హులుగా పేర్కొన్నారు. బీఎస్సీ (నర్సింగ్), జీఎన్ఎం (నర్సింగ్) అర్హతలు కలిగి, రెండేళ్ల అనుభవంతో 21 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు ఉండాలని తెలిపారు. నెలకు జీతం భారత కరెన్సీ ప్రకారం రూ.1.20 లక్షలు ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 13వ తేది సోమవారం విజయవాడలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను నైపుణ్యం.ఏపి.జివోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా కానీ, ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హెడ్‌ఆఫీస్ 393-1, మూడవ అంతస్తు, ఆంజనేయ కాంప్లెక్స్ ఎం.జి.రోడ్డు, లబ్బీపేట, విజయవాడ- 520010 చిరునామాకు నేరుగా పంపుకోవాలని, వివరాలకు 9290448452, 9515835805ను సంప్రదించాలని సూచించారు. ఇదిలా ఉండగా రెండు రోజుల ముందు సమాచారం తెలియజేయడం ఏమిటని, అవసరమైన సర్టిఫికెట్లు ఎలా సమకూర్చుకోవాలంటూ పలువురు అభ్యర్థులు వాపోతున్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఉర్సు

- 4 నుంచి 10వరకు నిర్వహణ
- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



పెద్దదర్గా ఉర్సు నిర్వహణపై మాట్లాడుతున్న కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, చిత్రంలో దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫుల్లా హుసేనీ, ఎమ్మెల్యే ఆర్.మాధవి, తదితరులు

కడప కల్చరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి ప్రతీకగా ఖ్యాతిగాంచిన కడప అమీన్‌పీర్ దర్గా (పెద్ద దర్గా) ఉర్సు మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమీన్‌పీర్ దర్గాలోని ముషాయిరా హాలులో దర్గా ఉత్సవాల నిర్వహణ, ముందస్తు ప్రచారం ఏర్పాట్లపై సంబంధిత దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫుల్లా హుసేనీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్‌తో పాటు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి, నగర ఇన్‌చార్జి మేయర్ ముంతాజ్‌బేగం, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన కడపలో మన పండుగగా భావించే పెద్దదర్గా ఉత్సవాలను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని కోరారు. అన్ని రకాల ఉత్సవ ఏర్పాట్లను ఒక్కోశాఖ జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తామని అన్నారు. అనంతరం కడప ఎమ్మెల్యే మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన ప్రఖ్యాత అమీన్‌పీర్ దర్గా ఉత్సవాలను మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ దర్గా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తామన్నారు. నిర్దేశించిన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, అదనపు భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం అందరూ కలసి ఉర్సు ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. కార్య క్రమంలో కేఎంసీ కమిషనర్ మనోజ్‌రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు, దర్గా కమిటి సభ్యులు అమీర్‌బాబు, గోవర్ధనరెడ్డి, హరిప్రసాద్, వైసీపీ నాయకులు సుభాన్ బాషాతో పాటు ఉర్సు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉర్సు కార్యక్రమ వివరాలిలా..

పెద్ద దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా మొదట ఈ నెల 23వ తేదీ రాత్రి 10గంటలకు నషాన్ మెరవణి నిర్వహిస్తారు. నవంబరు 4వ తేదీ ఉదయం 8గంటలకు సర్గిరోల్, షక్కీర్లతో ఊరేగింపు, 5న గంధం, 6వ తేదీ రాత్రి 9గంటలకు ఉర్సు, 7న తహలీల్ ఫతేహా ఉత్సవం, 8న ఖవ్వాలి, 9న జెండా ప్రతిష్ఠ నిర్వహిస్తారు.

బాలిక కాన్పు ఉదంతంలో.. అనూహ్య పరిణామాలు!

- సంఘటనపై మహిళా కమిషన్ సభ్యురాలి విచారణ



డాక్టర్ మాధవిని విచారిస్తున్న మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రుకియా బేగం

పీలేరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కేవీపల్లె మండలానికి చెందిన బాలిక ప్రసవం ఉదంతంలో పీలేరులో అనూహ్య, నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. పీలేరులో శుక్రవారం జరిగిన పోషన్ మాహ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రుకియా బేగం వచ్చారు. బాలిక వ్యవహారాన్ని ఎన్ఎస్‌యూఐ నేత అమృతతేజ, సీపీఐ టీఎల్ వెంకటేశ్, డీబీఎస్ఎఫ్ భానుప్రకాశ్, కాంగ్రెస్ నేత శ్రీకాంత్ ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తీవ్రంగా స్పందించిన ఆమె అప్పటికప్పుడు ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. తమ ఆసుపత్రిలో కాన్పు జరిగిన విషయం వాస్తవమేనని మాధవి హాస్పిటల్స్ నిర్వాహకురాలు డాక్టర్ మాధవి అంగీకరించారు. నెలసరి సరిగ్గా కావడం లేదంటూ బాలికను ఆమె సమీప బంధువులు తన దగ్గరకు ఈ నెల 7వ తేదీన తీసుకువచ్చారని, తన పరీక్షల్లో బాలిక నిండు గర్భిణీగా తేలడంతో బంధువుల ఒత్తిడి, ఉమ్మ నీరు తక్కువగా ఉండడంతో 8వ తేదీ కాన్పు చేయాల్సి వచ్చిందని, ఆ హడావిడిలో పోలీసులు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వలేకపోయామని అంగీకరించారు. తల్లి, బిడ్డను బంధువులకు సురక్షితంగా అప్పగించానని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమెను హెచ్చరించి కమిషన్ సభ్యురాలు అక్కడి నుంచి వెనుదిరిగారు.

బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు తనకు అవసరమైన ఆరోగ్య, ఆర్థిక, నైతిక మద్దతు అందజేయాలని స్థానిక ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. దీంతో పోలీసుల సాయంతో బాలిక గ్రామానికి వెళ్లిన ఐసీడీఎస్ అధికా రులకు అక్కడ మరో ఆశ్చర్యకర విషయం తెలిసింది. బాలికకు పుట్టిన మగబిడ్డను తాము ఆసుపత్రిలోనే వదిలి వచ్చామని బంధువులు వాంగ్మూలం ఇచ్చారు. దీంతో అధికారులు వైద్యురాలిపై ఒత్తిడి తేవడంతో తామే బిడ్డను తెప్పించి అధికారులకు అప్పగిస్తామని ఆమె అంగీకరించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బిడ్డను తెప్పించి సీడీపీవో రాజమ్మకు అప్పగించారు. కుటుంబ సభ్యుల అంగీకారం, ఉన్నతాధికారుల సూచనల మేరకు బిడ్డ సంరక్షణ బాధ్యత విషయంలో నిర్ణయం తీసుకుంటామని రాజమ్మ తెలిపారు. బాలికపై అఘాయిత్యం జరిపిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు.

కాగా.. బాలిక వ్యవహారంలో నిబంధనలు పాటించకపోవడమే కాకుండా వాస్తవాలు దాచి పెట్టిన డాక్టర్ మాధవిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ టీడీఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తితోపాటు, సరిగా స్పందించని ఐసీడీఎస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మాధవి హాస్పిటల్స్ గుర్తింపును రద్దు చేయాలంటూ ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టడంతో పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ అక్కడకు చేరుకుని వారిని ఆందోళన విరమింపజేశారు.

సమగ్ర విచారణ చేస్తాం

బాలిక వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటాం. బాలికను మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు చేస్తాం. ఆసుపత్రి నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకుంటాం. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మహిళా కమిషన్ సత్వరం స్పందిస్తోంది. బాలికకు, ఆమె కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం.

- డాక్టర్ రుకియా బేగం, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఆదా

● సబ్‌కలెక్టర్ కల్యాణి



వస్తువుల ప్రదర్శనలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

మదనపల్లెటౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీతో దేశ ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతోందని సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మిషన్ కాంపౌండులో వాణిజ్య పన్నులశాఖ ఆధ్వర్యంలో తగ్గిన జీఎస్టీతో విక్రయిస్తున్న వస్తువుల ప్రదర్శనను ప్రారంభించిన సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ పన్ను స్లాబుల తగ్గింపుతో 12, 18 శాతం వున్న జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం 5 నుంచి తగ్గించిందన్నారు. నిత్యావసర వస్తువులు, ఔషధాలు, చిన్నకార్లు, ద్విచక్రవాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులు, తదితర 99 వస్తువుల గురించి వివరించారు. వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి మాట్లాడుతూ గత నెల 22 నుంచి జీఎస్టీ తగ్గింపు అమలులోకి వస్తోందని, జీఎస్టీ ధరలు తగ్గించినా వ్యాపారులు పాత ధరల ప్రకారం విక్రయిస్తే తమ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.సులోచన, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, జీఎస్‌టీఓ శివప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే జగన్ డ్రామాలు

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు



మీడియాతో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

మదనపల్లెటౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీని ప్రజలు మరచిపోతున్నారని, ఆ పార్టీ ఉనికి కోసమే వైఎస్ జగన్ మెడికల్ కళాశాలల వద్ద డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు దుయ్యబట్టారు. శుక్రవారం స్థానిక దేవతానగర్‌లోని టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గాడి తప్పిన మెడికల్ కళాశాల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించేందుకు చంద్రబాబు పీపీపీ విధానం అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కల్తీ మద్యం విషయంలో చంద్రబాబు నిక్కచ్చిగా వ్యవరిస్తున్నారన్నారు. తప్పు చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించడం లేదన్నారు. ఒక్క అవకాశం అంటూ ఐదేళ్ల పాటు అధికారం చలాయించిన జగన్ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నారని, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నారన్నారు. నెలకు రూ.2లక్షల జీతం తీసుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్, టౌన్ బ్యాంకు చైర్మన్ విద్యాసాగర్, గుత్తికొండ త్యాగరాజు, రాటకొండ మధుబాబు, లీతఫ్, శ్యామల పాల్గొన్నారు.

గ్రామకంఠం ఆక్రమణపై ఫిర్యాదు

పెద్దతిప్పసముద్రం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కొండయ్యగారిపల్లె ప్రభుత్వ పాఠశాల వెనుక వైపు ఉన్న గ్రామకంఠంలో సర్వే నంబరు 644లో ఉన్న 4.21 సెంట్ల భూమిని కొందరు కబ్జా చేసి కంచె ఏర్పాటు చేసుకుంటున్నారని గ్రామస్థులు తహసీల్దార్ శ్రీరాములనాయక్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పూర్వం ఇక్కడ కోట ఉండేదని ఆ కోటను ధ్వంసం చేసి అక్కడ కొందరు నిర్మాణాలను సైతం చేపట్టారన్నారు. గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా నామమాత్రంగా చర్యలు తీసుకోవడంతో అక్రమణదారులు మళ్లీ ఆక్రమించేందుకు సిద్ధపడుతున్నారని ఆరోపించారు. గ్రామకంఠం భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని తమ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు క్రీడామైదానం, అంబేడ్కర్ భవన నిర్మాణానికి భూమిని కేటాయించాలని అధికారులను గ్రామస్థులు కోరారు. కాగా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు ఇదే విషయమై రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.

ఇక తాలూకా పక్కనే డీఎస్పీ కార్యాలయం



డీఎస్పీ కార్యాలయం నిర్మాణానికి చదును చేస్తున్న స్థలం

మదనపల్లె అర్బన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె డీఎస్పీ కార్యాలయం.. మదనపల్లె పట్టణం, తాలుకా పోలీసుస్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకోసం ఎంపిక చేసిన స్థలంలో ఎక్స్‌కవేటర్లతో చదును చేయించారు. త్వరలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేయడంతో అందరికీ అందుబాటులో డీఎస్పీ కార్యాలయం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఐలు కళా వెంకటరమణ, మహమ్మద్‌రఫీ, ఎస్‌ఐలు అన్సర్‌బాషా, శిమకుమార్‌లు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

● శ్రీశైల ఆలయ చైర్మన్ రమేష్‌నాయుడు

గుర్రంకొండ, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): గుర్రంకొండ కోటలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయం, గణపతి, ఆంజనేయస్వామి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీశైల ఆలయ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు అన్నారు. అమిలేపల్లె వద్ద శుక్రవారం జరిగిన అక్కదేవతల పెద్ద పూజకు హాజరైన ఆయన మాట్లాడుతూ కోటలోని నరసింహస్వామి ఆలయం, గణపతి, ఆంజనేయస్వామి ఆలయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను తెప్పించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భక్తులకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేయించి భక్తిమార్గాన్ని పెంపొందిస్తామన్నారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. నిర్వాహకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేష్, పొత్తూరి శ్రీకాంత్, రామాంజులు, శేషాద్రినాయుడు, కిశోర్, జీవన్‌కుమార్, భరత్, అమరనాథ్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అక్కదేవతల పూజలో పాల్గొన్న చైర్మన్ రమేష్ నాయుడు

ఆ ప్రాజెక్టుకు ఒక్కరే దిక్కు

● ఏళ్ల తరబడి నియమించని సిబ్బంది

● వైసీపీ పాపాలే నిదర్శనం

● కూటమి ప్రభుత్వంలోనైనా తగిన సిబ్బంది వచ్చేనా ?

సుండుపల్లె, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కడప జిల్లాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుల్లో పింఛా (యర్రపురెడ్డి ఆదినారాయణరెడ్డి) జలాశయం ఒక్కటి. ప్రస్తుతం పింఛా ప్రాజెక్టు వర్షపు నీటితో కళకళలాడుతోంది. గత వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకపోవడం వలన పింఛా ప్రాజెక్టుకు శాపంగా మారింది. వేల ఎకరాల సాగు భూమికి సాగు నీటిని అందించే ప్రాజెక్టుకు దిక్కే లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులకు నీటి సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రాజెక్టు కాలువలు, చెరువులు, కుంటలు దీనస్థితికి చేరాయి. నీటి సంఘం అధ్యక్షులు నియామకం జరగకపోవడం, ప్రాజెక్టులు అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడంతో పింఛా అభివృద్ధికి దూరమైంది. పైగా గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రాజెక్టుకు తగిన సిబ్బందిని ప్రభుత్వాలు నియమించకపోవడం ప్రధాన సమస్యగా మారింది.



పింఛా ప్రాజెక్టు

ప్రాజెక్టు.. ఎప్పుడు ఎలా కట్టారంటే

1954వ సంవత్సరంలో మొదలు పెట్టి ఈ ప్రాజెక్టును 1960వ సంవత్సరంలో పూర్తి చేశారు. 1961 నుంచి పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేయడం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు సముద్ర నీటి మట్టానికి 965 అడుగుల ఎత్తులో ఉంది. 965 అడుగుల నుంచి 1004 అడుగుల ఎత్తు వరకు ప్రాజెక్టును నిర్మించారు. ప్రాజెక్టు మొత్తం సామర్థ్యం 0.327 ఎఫ్‌టీఎంసీలు. ఈ ప్రాజెక్టు కింద అధికారికంగా సుమారు 4 వేల ఎకరాల సాగు భూమి ఉంది. ఈ ప్రాజెక్టుకు రెండు ప్రధాన కాలువలు కలవు. కుడి, ఎడమ కాలువల ద్వారా ప్రాజెక్టులోని నీటిని రైతులకు అందిస్తారు. కుడికాలువకు 17 తూములు, ఎడమ కాలువకు రెండు బ్రాంచ్ ఛానల్స్ కలవు. మొత్తం అధికారికంగా 14 తూముల ద్వారా పంటలకు నీరు అందిస్తున్నారు.

ప్రాజెక్టుకు ఒక్కరే దిక్కు

ప్రాజెక్టు నిర్మించిన సమయంలో ఒక ఏఈతో పాటు ముగ్గురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, 10 మంది లస్కర్‌లు, ఒక ఎలక్ట్రీషియన్, ఒక ఫిట్టర్, ఒక వాచ్‌మెన్ ఉండేవారు. ప్రస్తుతం పింఛా ప్రాజెక్టుకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తప్ప ఎవరూ లేరు. వేల ఎకరాల సాగు భూమికి సాగునీటిని అందించే ప్రాజెక్టుకు తగినంత సిబ్బంది లేకపోవడం ప్రాజెక్టుకు తీరని నష్టాన్ని కలుగజేస్తోంది. ప్రస్తుతం ఒక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాత్రమే ఉన్నారు. లస్కర్లు లేకపోవడం వలన ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా సాగుకు నీటిని విడుదల చేస్తే ఆ నీరు రైతులకు పుష్కలంగా చేరే పరిస్థితి కనిపించడం లేదు. అధికారులు కూటమి ప్రభుత్వంలోనైనా కళ్లు తెరిచి ప్లస్ కార్లను నియమించాలని రైతులు కోరుతున్నారు.

సిబ్బందిని నియమించాలి

- అమ్మనాయక్, ఉత్తమ రైతు, ఆరోగ్యపురం



సిబ్బంది కొరత ప్రాజెక్టుకు శాపంగా మారింది. సిబ్బంది ఉంటే ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువలకు నీరు విడుదల చేసినప్పటి నుంచి చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరే వరకు బాధ్యత వహిస్తారు. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోతున్నాయి. కూటమి ప్రభుత్వం సిబ్బందిని నియమించాలి.

సిబ్బంది కొరత

- నాగేంద్రనాయక్, ఏఈఈ, పింఛా ప్రాజెక్టు



పింఛా ప్రాజెక్టుకు సిబ్బంది కొరత ఉంది. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కనీసం నలుగురు సిబ్బందిని ప్రాజెక్టుకు నియమిస్తే బాగుంటుంది.

ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగరాదు: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

రాయచోటి(నేతాజీసర్కిల్), అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడా అన్యాయం జరగరాదని, జిల్లాలోని సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి కలెక్టర్ నిశాంత్‌కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసుల్లో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన కేసులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను, డీఎస్పీలను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని, దాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల బర్తీకి సంబంధించిన ఉమ్మడి జిల్లాలైన కడప, చిత్తూరులో పూర్తి చేయాలన్నారు. కాగా వాల్మీకిపురానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు దాదాపు 600 ఉన్నాయని, శ్మశానవాటికలు లేక నిమ్మనపల్లి రోడ్డులోని బాహుదానదిలో ఖననం చేస్తున్నారని, వర్షాలు పడితే ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని, వీలైనంత త్వరగా శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని డీవీఎంసీ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కోరారు. దీనికి సంబంధించి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసులకు సంబంధించి ఎక్కడా అన్యాయం జరగకుండా పోలీసుశాఖ తరపున చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, డీఆర్‌వో మధుసూదన్‌రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా అటవీశాఖ అధికారి, సాంఘీక సంక్షేమశాఖ అధికారి దామోధర్‌రెడ్డి, మదనపల్లి, రాజంపేట డివిజన్ల డీఎస్పీలు, డీఆర్డీఏ పీడీ, వ్యవసాయశాఖ అధికారి, డీవీఎంసీ కమిటీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలతో ఆరోగ్యవంతమైన సమాజం

● రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు



గర్భిణులకు సీమంతం చేస్తున్న రుకియా బేగం, ఐసీడీఎస్ అధికారులు

పీలేరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం సాకారమవుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రుకియా బేగం పేర్కొన్నారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పీలేరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన పోషణ్ మాహ్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పునాదులు ఏర్పడుతున్నాయన్నారు. కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంరక్షణకు అంగన్‌వాడీల్లో అందుతున్న సేవలు ఎనలేనివని, అంగన్‌వాడీ కార్యకర్తలు అవిశ్రాంత కృషి కారణంగా లక్షలాది మంది తల్లులు, చిన్నారులు ఆరోగ్యవంతులుగా తయారవుతున్నారన్నారు. సొంత కుటుంబాలను పక్కనపెట్టి విధి నిర్వహణలో భాగంగా ప్రజల పిల్లల్ని సొంత పిల్లల్లా చూసుకుంటూ వారిని భావి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని కొనియాడారు. ఆరోగ్యవంత సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా సెప్టెంబరు 12 నుంచి అక్టోబరు 12 వరకు పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ తమ పరిధిలోని ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'పోషణ్ మాహ్'లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అందులోని పోషకాహార తినుబండారాల గురించి అడిగి తెలుసుకున్నారు. పలువురు గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ రాజమ్మ, అధికారులు అనురాధ, స్వరూప, ఉమ, స్వర్ణ, అక్కాయమ్మ, శాంత, అన్నపూర్ణ, యశోదమ్మ, పీలేరు, కేవీపల్లె, కలకడ మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజి పోసుకుని.. చిన్నారికి గాయాలు



గంజి పోసుకుని గాయపడిన ఐదేళ్ల చిన్నారి

మదనపల్లెఅర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): గంజి శరీరంపై పోసుకుని ఓ చిన్నారి గాయపడిన సంఘటన ములకలచెరువు మండలంలో చోటు చేసుకుంది, బాధితుల వివరాల మేరకు.. ములకలచెరువు మండలం, వేపురికోట పంచాయతీలోని నాగ రాజు, సుబాషిణిల కుమారుడు రుక్విత్(5) శుక్రవారం ఇంట్లో ఆడుకుంటూ ఒంటిపై గంజి పోసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు చిన్నారిని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

చోరీ కేసులో బాలురు అరెస్టు

గుర్రంకొండ, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణం చోరీ కేసులో ఇద్దరు బాలురలను శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ రఘురాం తెలిపారు. గత నెల 17వ తేదీన పట్టణంలోని ఓ మద్యం దుకాణంలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ చోరీపై పోలీసులు కేసు నమోదు చేసి పలు విధాలా దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో గుర్రంకొండ వాసులు ఇద్దరు బాలురు చోరీ చేసినట్లు గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి తిరుపతి బాలనేరస్థుల శిక్షణా కేంద్రానికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

మదనపల్లెటౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): బాలికల ఆరోగ్య పరిరక్షణకు తల్లిదండ్రులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు ప్రాధాన్యత ఇవ్వాలని సీడీపీఓ నాగవేణి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా హోప్ ఉర్దూ హైస్కూల్లో నిర్వహించిన సమావేశంలో సీడీపీఓ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనపై అమ లు చేస్తున్న చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ఏసీడీపీఓ సునీత మాట్లాడుతూ కౌమార దశ బాలికలకు ఆరోగ్య సూత్రాలు వివరించాలని, బాలికల హక్కు ల గురించి తెలియజేయాలన్నారు. వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం మహిళల నిరసన

బి.కొత్తకోట, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): బెంగళూరు రోడ్డు, బాబా టాకీస్ ఏరియాలో తాగునీటి సరఫరా లేదంటూ శుక్రవారం మహిళలు నడిరోడ్డుపై నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ నగర పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోయారు. రోడ్డుకు అడ్డంగా ఖాళీబిందెలతో మహిళలు బైఠాయించారన్న సమాచారంతో సీఐ గోపాల్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. అధికారులతో మాట్లాడి నీటి సరఫరాను తాత్కాలికంగా పునరుద్ధరించారు. ప్రభుత్వ తాగునీటి పథకం బోరుమోటారు మరమ్మతులకు గురవడంతో సమస్య తలెత్తిందని సిబ్బంది సీఐకి వివరించారు. దీంతో మహిళలు శాంతించి వెనుదిరిగారు.



ఖాళీబిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

మదనపల్లెఅర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ మహమ్మద్ రఫీ తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు.. సత్యసాయి జిల్లా, కదిరి మండలం, సున్నపుగుట్ట తండాకు చెందిన భాగ్యమ్మ(35) సెప్టెంబరు నెలలో తన తమ్ముడు తిరుపతిలో ఉన్న భాస్కర్‌నాయక్ ఇంట్లో ఉంటూ అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందిందన్నారు. ఆరోగ్యం చూపించుకుని గత నెల 24 తేది నుంచి మదనపల్లె పట్టణం, బుగ్గకాలువలో తన స్నేహితురాలు పూర్ణ ఇంట్లో ఉండేది. అనంతరం ఈ నెల 7 నుంచి కనిపించడం లేదని, ఆమె తమ్ముడు భాస్కర్‌నాయక్ గురువారం ఫిర్యాదు చేయగా శుక్రవారం అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

క్యారమ్స్ పోటీలు ప్రారంభం



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): నందలూరు రైల్వే కేంద్రంలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా లెవల్ క్యారమ్స్ పోటీలను శుక్రవారం ఎంపీపీ మేడా విజయ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బీఎస్ శంకర్, సభ్యులు ఆర్ముగం విశ్వనాథ్, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, వేపగుంట స్వామ్రాజ్, నాగభూషణం, శివకోటి, గురుప్రసాద్, జంగంశెట్టి హరిప్రసాద్, ముమ్మడిశెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.60 కోట్లతో భవన నిర్మాణం



ముష్టూరు కస్తూర్బా పాఠశాల ఆవరణంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ భవన నిర్మాణం

నిమ్మనపల్లి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ముష్టూరులో వున్న కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ విద్యార్థినుల కోసం రూ.1.60 కోట్లతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు సమగ్రశిక్షా అభియాన్ ఏఈ నాగభూషణం, ప్రిన్సిపాల్ మునివెంకటమ్మ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో తల్లిదండ్రులను కోల్పోయి మధ్యలోనే చదువు మానేసి ఇంటి దగ్గర వున్న విద్యార్థినులను చేర్పించి వారికి నాణ్యమైన విద్యను అందివ్వడమే ప్రభుత్వ ముఖ్యఉద్దేశమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోని రాగానే రూ.90 లక్షలతో ప్రహరీ నిర్మించిందన్నారు. ఇంటర్మీడియేట్ ప్రవేశ పెట్టడంతో పాఠశాలలో గదుల సరిపోడం లేదన్నారు. దీంతో ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ కింద ఇంటర్ తరగతులకు నూతన భవనం ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి రూ.1.60 కోట్లను మంజూరు చేసిందన్నారు. కాగా నెల రోజులుగా భవన నిర్మాణ పనులు ఊపందుకున్నాయని త్వరలోనే భవనం నిర్మించి ఇంటర్ తరగతులు ప్రాంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసింస్టెట్ వరప్రసాధ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు బ్రేక్

వీరబల్లి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మాండవ్యనది నుంచి ఇసుక అక్రమ రవాణా చేయకుండా స్థానికులు అడ్డుకున్నారు. నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా శుక్రవారం జేసీబీ సాయంతో దారికి అడ్డంగా మట్టితో అడ్డుకట్ట వేశారు. ఇసుక అక్రమ రవాణా ఇలాగే కొనసాగితే తాగడానికి నీళ్లు ఉండవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికటాలని కోరుతున్నారు.



మాండవ్యనదిలోకి ట్రాక్టర్ రాకుండా జేసీబీతో అడ్డుకట్ట వేస్తున్న గ్రామస్థులు



‘ఆమె’కు అనారోగ్యం!

- స్వస్త్‌నారీ లక్ష్యంగా.. సేవలు అందించగా
- క్యాన్సర్, రక్తపోటు, మధుమేహ బాధితులు అధికం
- వైద్య శిబిరాల్లో ప్రాథమికంగా గుర్తింపు

ప్రొద్దుటూరు రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కుటుంబ బాధ్యతలలో తలమునకలైన అతివలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని స్వస్త్‌నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్యశిబిరాల్లో బహిర్గతమైంది. మహిళలకు మెరుగైన సేవలు, ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేశాయి. ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం సహకారం లక్ష్యంగా గత నెల 17 నుంచి ఈనెల 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య, ఆరోగ్యశిబిరాలు నిర్వహించారు. సాధారణ పరీక్షలతో పాటు గర్భిణీలకు ప్రశూతి చెకప్‌లు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, ఓరల్ క్యాన్సలర్లకు స్ర్కీనింగ్ పరీక్షలు చేశారు. కంటి పరీక్షలు, పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, ఆరోగ్య జీవన శైలి గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను చేపట్టారు. శిబిరాల్లో స్పెషలిస్టు వైద్యులతోపాటు అన్ని పీహెచ్‌సీలలోని వైద్యాధికారులతో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి మహిళల ఆరోగ్యంపై నివేదికలు సిద్ధం చేశారు. ఐసీడీఎస్ సహకారంతో గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ బాలికలకు పౌష్టికాహారం, పరిపూర్ణ ఆహార భద్రత వంటి వాటిపై జాగృతి చేశారు. ఈ వైద్యశిబిరాలలో క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం బారిన పడి ఎక్కువ మంది మహిళలు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. రక్తహీనత సమస్య మహిళలను ప్రధానంగా వెంటాడుతోంది.

కడప జిల్లా వ్యాప్తంగా 479 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వీటిలో 387 శిబిరాలు విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల ద్వారా, మిగిలినవి పీహెచ్‌సీలు, యూపీఎస్‌సీ, సీహెచ్‌సీ, ఏహెచ్, డీహెచ్, జీజీహెచ్‌లలో వైద్యశిబిరాలను నిర్వహించి లక్ష మందికిపైగా మహిళలకు పరీక్షలు చేపట్టారు. వీరిలో మధుమేహం 37,999, రక్తపోటు 39,979 మంది, నోటిక్యాన్సర్ 23,490, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ 15,848, బ్రస్ట్ క్యాన్సర్ 21,724 మందికి ప్రాథమికంగా స్ర్కీనింగ్ టెస్ట్‌లను నిర్వహించారు. 3,135 మందికి టీబీ పరీక్షలు, గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలు, మహిళలు 33,036 హిమోగ్లోబిన్ పరీక్షలు, 551 మందికి సికిల్‌సెల్ అనిమియా ఉన్నట్లు గుర్తించారు. ఏబీడీఎం, పీఎంజేఎవై రిజిస్ట్రేషన్లు 4,282 చేయించగా 13,775 మంది ఇతర వైద్యసేవలు పొందారు. వివిధ దశల్లో ఉన్న 6,161 మంది గర్భిణులకు వైద్యసేవలు అందించి పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, టీకా, మానసిక, శారీరక శుభ్రత, శరీర దారుఢ్యం వంటి ఆరోగ్యకరమైన రోజువారి ఆచారాలను జీవితంలో సమ్మేళనం చేసుకునేలా ప్రోత్సహించారు. 425 మందికి ఎంసీపీ కార్డులను జారీ చేశారు.

తాజాగా మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ వైద్యశిబిరాల్లో దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నట్లు గుర్తించారు. ఇప్పటికే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారితోపాటు కొత్తవారికి శిబిరాల్లో పరీక్షలు నిర్వహించారు. అనారోగ్య సమస్యలకు ప్రధానంగా మానసిక, శారీరక ఒత్తిడి, జంక్‌ఫుడ్, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం, అధిక బరువు, జన్యుపరమైన కారణాలని వైద్యులు చెబుతున్నారు.



జీవన శైలిలో మార్పు చేసుకుంటే..

భర్త, పిల్లలు, అమ్మానాన్నలని కంటికి రెప్పలా ఎలా కాపాడుకుంటారో అదే విధంగా తమ ఆరోగాన్ని పదిలం చేసుకునేందుకు మహిళలు జాగ్రత్తలు పాటించాలి. జీవన శైలిలో మార్పులు రావాలి. రోజుకు 40 నిమిషాలపాటు వ్యాయామం చేయడం, ఇంటిలోనే కొంత సమయం యోగా, ధ్యానం వంటివి అలవాటు చేసుకోవాలి. ఉప్పుకారం తగ్గించి పండ్లు, ఆకుకూరలు, మిల్లెట్ల వాడకాన్ని పెంచాలి.

- డాక్టర్ శశిభూషణ్, జిల్లా నోడల్ ఆఫీసర్,స్వస్త్‌నారీ, సశక్త్‌పరివార్ అభియాన్

ఉల్లి పంటను కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి : ఎంపీ



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, నేతలు

కడప కలెక్టరేట్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉల్లి పంట సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్నారని, కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చే యాలని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాశ్‌రెడ్డి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిని కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాద్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాష, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో కలసి కలెక్టరేట్‌కు వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ ఉల్లి పంట క్వింటా రూ.1200లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉల్లి పంట కొనుగోలు కేంద్రాలు మైదుకూరు, కమలాపురంలో ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారని, ఫోన్ చేస్తే స్పందించే వారు లేరన్నారు. కర్నూలు జిల్లాలలో హెక్టారుకు రూ.50వేలతో కొనుగోలు చేస్తున్నారని, జిల్లాలో కూడా అమలు చేయాలన్నారు. ఈనెల 15లోగా ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగలు అరెస్టు

మైదుకూరు అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కడప, నెల్లూరు జిల్లాలలో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులకొట్టి అందులో ఉన్న రాగి తీగలను చోరీ చేసే ఆరుగురు అంతర్ జిల్లా దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. నెల్లూరు జిల్లా అక్కమాంబపురం పొదలకూరులకు చెందిన వెంకటే శ్వర్లు, రాజేష్‌లు రాజంపేట మండలం మందపల్లిలో కల్లు తీసుకొని జీవనం సాగించేవారు. అన్నమయ్య ప్రాజెక్ట్ మునకలో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులకొట్టి అందులో ఉన్న కాపర్‌వైర్ అమ్ముకోవడం ద్వారా సులభంగా డబ్బులు రావడం గమనించారు. వీళ్లు తమ స్నేహితులైన పంది శ్రీనివాసులు, పులగల చిన్నమస్తానయ్య, ఉయ్యాల పోతురాజు, గంగోడి దేవకుమారుతో కలిసి మైదుకూరు డివిజన్ పరిధిలో పగలు సమయంలో మోటారు సైకిళ్లలో రెక్కి నిర్వహిస్తారు. రాత్రి సమయంలో వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులకొట్టి అందులో ఉన్న కాపర్‌వైర్‌ను కొంత అమ్ముకునేవారు. మిగతా కాపర్‌వైర్‌ను కరిగించి ముద్ద లుగా చేసి విక్రయించేవారు. ఈక్రమంలో బ్రహ్మంగారిమఠం వద్ద ఈశ్వరీదేవి గుహ సమీపంలో ఉండగా అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరి వద్ద నుంచి సుమారు రెండు లక్షలు విలువచేసే 150 కేజీల రాగివైర్లు, 150 కిలోల బరువుగల కరెంటు తీగలను, మూడు మోటారు సైకిళ్లు, ఒక అశోక్ లైలాండ్ గూడ్స్ వాహనం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా, వీరికి 19 కేసులలో ప్రమేయం ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సీఐ రమణారెడ్డి, ఎస్‌ఐలు చిరంజీవి, సుబ్బారావు, శివప్రసాద్, సిబ్బందిని అభినందించారు.



అరెస్టు చేసిన నిందితులను చూపుతున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్

ప్రైవేటు రంగంలో స్థానిక రిజర్వేషన్లు అమలు చేయాలి



మాట్లాడుతున్న ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

ప్రొద్దుటూరు టౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రైవేటు రంగంలో 75 శాతం స్థానిక రిజర్వేషన్లను అమలు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఎన్జీవో హోంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ 2019లో 75 శాతం స్థానిక రిజర్వేషన్లను అమలు చేస్తూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రైవేటు కంపెనీలు భూములు, రాయితీలు, సబ్సిడీలు పొందుతూభారీగా ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు. ప్రైవేటు సంస్థలు స్థానిక ప్రజలకు రిజర్వేషన్ సౌకర్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు సాంఘిక, రాజకీయ ఆర్థిక రంగాల్లో రాజ్యాధికారం సాధించడానికి ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. భూమిలేని పేదలకు సాగుభూమి, ఇంటి స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దరాజు, నాగేంద్ర, నారాయణస్వామి, పసుపులేటి శివక్రిష్ణ, చంద్రబాబు, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితో జీవన ప్రమాణాలు మెరుగు



మాట్లాడుతున్న హైదరాబాద్‌కు చెందిన వెల్నెస్ కోచ్ జేసీ రెడ్డి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): చక్కటి జీవనశైలి, ఆరోగ్యకరమైన అలవాట్లు, సహజ సిద్ధమైన ఉత్పత్తులతో తయారైన మందులను వినియోగించి ఆయు ప్రమాణాన్ని పెంచుకోవచ్చని హైదరాబాద్‌కు చెందిన వెల్నెస్ కోచ్ జేసీ రెడ్డి తెలిపారు. శుక్రవారం యోగివేమన విశ్వవిద్యాలయం సైన్స్ బ్లాక్ సెమినార్ హాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల అల్లం దుంపల సారంతో సహజ సిద్ధమైన క్యాప్సన్స్ రూపంలో ఉన్న ఈఆర్-4 మందు, బీపీ, థైరాయిడ్, క్యాన్సర్, కీళ్ల నొప్పులువంటి వ్యాధులకు చక్కగా పనిచేస్తుందన్నారు. ఈ మందును ప్రతి ఒక్కరు వినియోగించవచ్చన్నారు. మలేషియా కేంద్రంగా వోల్టాన్ ఇంటర్నేషనల్ సంస్థలో తయారైన ఈ మందు గురించి పరిశోధకులు 104 పరిశోధన పత్రాలను రాసి ధ్రువీకరించారన్నారు. భారత్‌లో ప్రవేశించి రెండేళ్లు పూర్తయిందన్నారు. మన శరీరంలో ఉన్న అన్ని రకాల విష పదార్థాలను బయటకు పంపించి ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. కణాల డ్యామేజ్‌ను తగ్గించి కొత్త కణాలను అభివృద్ధి చేసి సంపూర్ణ ఆరోగ్యా న్ని ఇస్తుందన్నారు. నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తోందన్నారు. అనంత రం ఆయన పలువురి సందేహాలను నివృత్తి చేశారు. విశ్వవిద్యాలయం జన్యుశాస్త్రశాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఎల్.దాక్షాయణి, భూగర్భ శాస్త్రశాఖ ఆచార్యులు ప్రొఫసర్ వి.సునీత ఆధ్వర్యంలో జరగిన ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, ప్రొఫెసర్ చంద్రమతి శంకర్, పీఆర్ సెల్ డైరెక్టర్ డాక్టర్ సరిత, ఆచార్య మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

పులివెందుల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): పులివెందుల పట్టణానికి చెందిన వినయ్‌కుమార్ (35) అప్పులబాధ తాళలేక విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి వివరాల్లోకెళితే.... పులివెందుల పట్టణంలోని నగరిగుట్టకు చెందిన వినయ్ అప్పులు ఎక్కువ కావడంతో బుధవారం బీరుబాటిల్లో విషద్రావణం కలుపుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన చుట్టుపక్కల వారు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కడపకు రెఫర్ చేశారు. గురువారం అర్థరాత్రి ప్రాంతంలో వినయ్ మృతి చెందారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సీతారామిరెడ్డి తెలిపారు.

ప్రైవేటు ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

వినయ్ మృతికి పులివెందులలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణమని మృతుడి బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకొని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. అయితే ఆసుపత్రి సిబ్బంది మృతుడి కుటుంబ సభ్యులతో చర్చలు జరపడంతో వారు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఇందుకు యాజమాన్యం కొంత డబ్బు ముట్టజెప్పి పంపించినట్లు సమాచారం. ఈ సంఘటనపై ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

విషద్రావణం తాగి వృద్ధుడు...

కలసపాడు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముద్దంవారిపల్లెకు చెందిన కొండెపోగు ప్రకాశం (60) అనే వృద్ధుడు విషద్రావణం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు, పోలీసుల వివరాల మేరకు.. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన ప్రకాశంకు మతిస్థిమితం కూడా సరిగా లేదు. దీంతో గురువారం విషద్రావణం తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వల్లూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కడప - తాడిపత్రి ఈత చెట్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పుల్లారెడ్డిపేటకు చెందిన భూసిరెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు బూసిరెడ్డి తన సొంత పనుల మీద నడుచుకుంటూ వెళుతుండగా వెనుకవైపు కరివేపాకు లోడుతో వెళుతున్న ఐచర్ వాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108లో చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. బంధువులు స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మద్యం దుకాణంలో చోరీ

మైదుకూరు అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మైదుకూరు పట్టణం బద్వేల్ రోడ్డులో ఉన్న విజయదుర్గ వైన్స్‌లో గురువారం అర్థరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుకాణం తాళాలు పగులకొట్టి రూ.40వేల నగదు, 10 కేసుల మద్యం సీసాలను దొంగలించారు. శుక్రవారం ఉదయం 10గంటలకు దుకాణం తెరవడానికి వెళ్లిన యజమాని పామిడి నరేంద్రయాదవ్ చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో లారీ దగ్ధం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కడప క్రైం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రాజంపేట బైపాస్ రోడ్డులోని రామాంజనేయపురం వద్ద బుధవారం అర్థరాత్రి ఒంటిగంట సమయంలో లారీలోని బ్యాటరీ నుంచి మంటలు చెలరేగి లారీ మొత్తం దగ్ధమైనట్లు కడప అగ్నిమాపకశాఖ అధికారి యోగేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు.. నెహ్రూనగర్‌కు చెందిన మాలే శివకు చెందిన 14 టైర్ల లారీని రామాంజనేయపురం పెట్రోలు బంకు సమీపంలో పార్కింగ్ చేసి తన డ్రైవరుతో కలిసి ఇంటికి వెళారు. అర్ధరాత్రి లారీలోని బ్యాటరీ వద్ద వైర్లు షార్ట్‌సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు తమ సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తీసుకున్నారు. బాధితుడు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దాదాపు 20లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

బస్సును క్రేన్‌తో పక్కకు తొలగిస్తున్న దృశ్యం



ఎర్రగుంట్ల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సుకు ఒక్కసారిగా బ్రేక్ ఫెయిల్ అయ్యింది. అయితే డ్రైవర్ అప్రమత్తతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సంఘటన చిలమకూరు సమీపంలో చోటుచేసుకుంది. వివరాలిలా... ప్రొద్దుటూరుకు చెందిన ఏఆర్ ట్రావెల్ బస్సు బెంగళూరు నుంచి ప్రొద్దుటూరు వస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున చిలమకూరు సమీపంలోకి రాగానే బ్రేక్ ఫెయిల్ అయ్యింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న లారీ డ్రైవర్ గమనించి లారీని నిలిపాడు. బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సును రోడ్డుకు అడ్డంగా తిప్పడంతో లారీకి ముందు భాగంలో స్వల్పంగా ఢీకొట్టి ఆగిపోయింది. దీంతో పెద్దప్రమాదం తప్పింది. బస్సులో 12మంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుకు అడ్డంగా బస్సు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్‌జాం అయ్యింది. సీఐ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు క్రేన్ సహాయంతో బస్సును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

జీఎస్టీ 2.0 అమలును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి



ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జ్ఞానానందరెడ్డి


పులివెందుల రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 2.0 అమలును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పులివెందుల వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ జ్ఞానానందరెడ్డి ప్రజలకు సూచించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్స్‌లో భాగంగా టీవీ, ఏసీ, మానిటర్లు తదితర ఎలక్ట్రానిక్స్ వస్తువలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏసీ జ్ఞానానందరెడ్డి మాట్లాడుతూ వ్యాపారులకు అవగాహనకల్పించడం, టెక్నాలజీ ఆధారిత పన్ను వ్యవస్థను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ఈ ప్రదర్శన శనివారం కూడా కొనసాగుతుందని వ్యాపారులు, ప్రజలు హాజరై లబ్ధిపొందాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ రాముడు, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు రాజశేఖర్‌రెడ్డి, పుష్పలీల, స్వరాజ్యలక్ష్మి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి మార్కెట్ యార్డులో ఈ-నామ్

పులివెందుల రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ యార్డులో ఈనెల 15వ తేదీ బుధవారం నుంచి ఈ-నామ్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, మార్కెట్‌యార్డు చైర్మన్ అమర్‌నాథ్‌యాదవ్‌లు తెలిపారు. శుక్రవారం మార్కెట్‌యార్డు కార్యాలయంలో చీనీ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు ఈ-నామ్ అమలుకు బ్రేక్ పడిందని, ఇకపై ఖచ్చితంగా అమలు అవుతుందన్నారు. ఈ-నామ్ వ్యవస్థ అమలైతే చీనీ రైతులు ఎవరూ నష్టపోరన్నారు. రైతులకు ఈ-నామ్ ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. ఏడీఏ అజాద్‌వలి, ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రరెడ్డి, మార్కెట్‌యార్డు సెక్రటరీ శ్రీధర్ పాల్గొన్నారు.

మట్కా బీటర్ అరెస్టు

లింగాల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొండ్లవాగు గ్రామానికి చెందిన చప్పిడి రామాంజనేయులరెడ్డి అనే మట్కా బీటర్‌ను శుక్రవారం అరెస్టు చేశామని ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. రాబడిన సమాచారం మేరకు వెలిదండ్ల, తాతిరెడ్డిపల్లె మార్గమధ్యలో మట్కా రాస్తుండగా పట్టుకున్నామని, అతని వద్ద నుంచి రూ.3200 నగదు, మట్కా స్లిప్పులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు.



సర్వెంట్ కావలెను

సర్వెంట్ కావలెను. 10రోజుల క్రింద జన్మించిన ఇద్దరు పిల్లలు యొక్క అలనా పాలనా చూసుకొనుటకు అనుభవజ్ఞులైన ఆయా కావలెను. జీతం స్కేల్ 10 వేలు నుండి 12 వేలు వరకు, సెల్ : 98497 94289

Ajc-245291

10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్

చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్ : 90105 01122.

Ajc-249726

CHANGE OF NAME

I SYED RAHIB BASHA (OLD NAME) D.No.17/543,MIASAHEB STREET, NEAR POLERAMMA TEMPLE, KADAPA, YSR DIST, AP. HERR CHANGE MY NAME AS SYED RAQUEEB BASHA (NEW NAME) S/o SYED IBRAHIM SAB. HENCE-FORTH I MAYBE CALLED AS SYED RAQUEEB BASHA.

AJC-000

CHANGE OF NAME

I Imtiyaz Basha (Old Name) Passport No.S9509730, Resid-ing at D.No.8/778, Vakkalapeta, Kadapa, YSR Kadapa Dist. changed my name as Sayed Imtiyaz Basha (New Name)

AJC-000

CHANGE OF NAME

I, Syed Sogara (Old Name), D/o. Syed Riyajuddin, R/o: 2/226-R-1, Mahaboob Nagar, Rajampet-516 115, Annamayya Dist, A.P., Hereby Declare That I Have Changed My Name As Syed Soghara (New Name), W/o Syed Abusaleha.

AJT - 1708

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.

AJA- 246743

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



జొన్న పంటకు ‘కత్తెర’

పురుగుల బెడదతో ఆందోళనలో రైతులు



కత్తెర పురుగు సోకిన జొన్న పంట

రాజుపాలెం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రబీలోసాగైన జొన్న పంటకు కత్తెరపురుగు ఆశించడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందళన చెందుతున్నారు. పంటకు మందులు పిచికారి చేసినా పురుగు ఉధృతి తగ్గడం లేదని చెబుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 500 ఎకరాల పైబడి జొన్న పంట సాగులో ఉంది. పంట సాగు చేసి నెలరోజులు అయ్యిందని, కత్తెర పురుగు ఉధృతి ఎక్కువ కావడంతో ఏపుగా పెరగడం లేదని రైతులు వాపోతున్నారు. దీనిపై ఏవో శివరామక్రిష్ణరెడ్డిని వివరణ కోరగా.. జొన్న పంటలో గత మూడేళ్ల నుంచి కత్తెర పురుగు సోకుతోందన్నారు. పురుగుల నివారణకు ఎకరాకు 300 ఎంఎల్ లార్విన్ మందు పిచికారి చేయాలన్నారు. మొక్కలు తడిచే విధంగా మందు పిచికారి చేయడం ద్వారా ఈ పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. అదే విధంగా వాతావరణంలో మార్పు కూడా రావాలని తెలిపారు. పంట రోజులు తక్కువగా ఉన్నందున పురుగు ఉధృతి ఉన్నా దిగుబ డికి ఇబ్బంది ఉండదన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజంపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ మరమ్మతు పనులు కారణంగా 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈఈ తెలిపారు. రాజంపేట పట్టణం, సరస్వతిపురం, తాళ్లపాక, నందలూరు మండలం పాటూరు, ఎస్టీపల్లె, చెన్నయ్యగారిపల్లె, చింతకాయలపల్లె సబ్‌స్టేషన్లలో 11కేవీ ఫీడర్‌కు సమీపంలో ఉన్న లైన్లకు మధ్యలో ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు తదితర పనులు చేస్తున్నామన్నారు. ఆయా గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

రాజంపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ విద్యాలయ పురస్కారం అందుకున్న సందర్భంగా మన్నూరు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పరిమళను శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పరిమళ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి వల్లే తమ పాఠశాలకు ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని తెలియజేశారు.

వైసీపీ సంతకాల సేకరణ

రైల్వేకోడూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో నిర్మించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానకి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం తిమ్మిశెట్టిపల్లెలో ప్రజల నుంచి సంతకాలను సేకరించారు. పింఛన్ తొలగించిన పలువురికి ఆర్థిక సాయం అందించారు. రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, పట్టణ కన్వీనర్ సీహెచ్ రమేష్‌బాబు, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, పుల్లంపేట ఎంపీపీ బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

భుజంగేశ్వరాలయంలో పూజలు

రైల్వేకోడూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భుజంగేశ్వరాలయంలో శుక్రవారం స్వామి, అమ్మవార్లకు భక్తులు పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు పవన్ శర్మ, యోగీశర్మ అభిషేకాలు చేశా రు.

'వెలిగల్లు' నీటితో చెరువులకు జలకళ

- వ్యవసాయ పనుల్లో రైతులు తలమునకలు
- ముమ్మరంగా వరినాట్లు

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): తీవ్ర వర్షాభావం కారణంగా బోర్లు ఎండిపోవడంతో గత ఖరీఫ్ సీజన్‌లో మండలంలో సాగు భూములన్నీ బీళ్లుగా మారాయి. వర్షాలు వస్తాయన్న ఆశతో వరి, టమోటా, మిరప నార్లు, వేరుశనగ ఇతర పంటల సాగుకు విత్తనాలు తదితరాలు సిద్ధం చేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ సమస్యను గుర్తించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కనీసం తాగడానికైనా మంచినీరు ఉంటాయన్న ఉద్దేశంతో గత ఆగస్టులో వెలిగల్లు ప్రాజెక్టు నుంచి 6 క్యూసెక్కుల నీళ్ల వెలిగల్లు ప్రాజెక్టు కుడికాలువకు విడుదల చేయించారు. అయితే ప్రాజెక్టులో కూడా నీటి నిల్వలు తక్కువగా ఉండడంతో నీరు మండలానికి చేరుకుంది. ముందుగా పందిళ్లపల్లి, బురుజుపల్లి, సోమలవాండ్లపల్లె, రామాపురం, కుర్నూతల, ఎగువవడ్డెపల్లి, దిగువ వడ్డిపల్లె, బూడిదగుంటపల్లి, కస్తూరిరాజుగారిపల్లె గ్రామాలకు, అక్కడి నుంచి కుర్నూతల జీనగవాయల చెరువుకు చేరుకుంది. దీనికి తోడు ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు బావులు జలకళ సంతరించుకున్నాయి. దీంతో ఆయకట్టు రైతులు వరి సాగుకు సిద్ధం కాగా, మెట్ట ప్రాంత రైతులు వేరుశనగ సాగుకు సన్నద్ధమయ్యారు. దీంతో మండలంలో ఎక్కడ చూసినా రైతులు ట్రాక్టర్లతో సేద్యాలు చేస్తూ కనిపిస్తున్నారు. కొంత మంది అప్పుడే వరినాట్లు కూడా వేస్తున్నారు. ఈ రబీ సీజన్‌లో మొత్తం విస్తీర్ణంలో సగం వరకు వరి, వేరుశనగ ఇతర పంటలు సాగు చేస్తున్నారు. ఈ రబీలో 1500 ఎకరాల్లో వరి, రెండు వేలక ఎకరాలకు వేరుశనగ సాగుచేసే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.


కళకళలాడుతున్న జీనగవాయల చెరువు

వెలిగల్లు నీటితో వరి సాగు చేస్తున్నాం



వెలిగల్లు ప్రాజెక్టు కుడికాలువ ద్వారా నీరు వస్తోంది. వర్షాలు కురవడంతో బోరుబావుల్లో నీరు చేరింది. దీంతో వరి సాగుకు సేద్యాలు చేస్తున్నాం. ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయి.

\- సుబ్బారెడ్డి, రైతు, దేవళంపల్లి

నీరు లేక నారు ఎండిపోయింది



ఖరీఫ్‌లో నారుమళ్లు వేశాం. వర్షాలు కురవకపోగా, వెలిగల్లు ప్రాజెక్టు నీరు అందలేదు. దీంతో నారు ఎండిపోయింది. ప్రస్తుతం వెలిగల్లు నీరు వచ్చాయి. వర్షాలు కూడా వచ్చాయి. మళ్లీ వరి సాగు చేస్తాం.

\- సురేశ్‌రెడ్డి, రైతు, దియ్యాలవాండ్లపల్లె

జీఎస్టీ తగ్గింపు పేద, మధ్య తరగతి వర్గాలకు వరం

రైల్వేకోడూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): పేద, మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ తగ్గింపు వరంలాంటిదని జీఎస్టీ అధికారి నాగేంద్ర తెలిపారు. శుక్రవారం రైల్వేకోడూరు పట్టణంలోని వాసవి కల్యాణ సత్రంలో జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి, వ్యవసాయ, విద్యా, వ్యాపార రంగాలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందన్నారు. స్వర్ణకారులు, టెక్స్‌టైల్స్, ఆటోమొబైల్స్, ఔషధ, నిత్యావసర వస్తువుల్లో భారీగా జీఎస్టీ తగ్గిందని తెలిపారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివ శంకర్ రాజు, వెలుగు ఏపీవో వసుంధర, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మందల రామకృష్ణ, మెడికల్ షాపు అసోసియేషన్ సభ్యుడు కదిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా వాణిజ్య పన్నుల అధికారి జీఎస్టీవో హేమావతి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలు, ఈవెంట్స్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు ఏ వస్తువు కొన్నా జీఎస్టీ ప్రయోజనం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రాంతికుమార్, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌యండీ షఫీనాయక్, వీవోఆర్డీ ఉషారాణి, మండల తెలుగు యువత అధ్యక్షులు కొలిమి పక్కీరయ్య, ముక్తియార్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.


జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న జిల్లా జీఎస్టీవో హేమావతి

క్రీడా పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

రాయచోటి-నేతాజీ సర్కిల్, అక్టోబరు10 (ఆంధ్రజ్యోతి): మండల స్థాయి క్రీడా పోటీల్లో సంబేపల్లె ఆదర్శ పాఠశాల విద్యార్థులు అండర్-17 కబడ్డీపోటీ విజేతలుగా, అండర్-14 విభాగం ఖోఖో, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ శుక్రవారం తెలిపారు. అండర్-17 కబడ్డీ విభాగంలో రెడ్డెయ్య, హరికృష్ణ, మహేశ్, ఫాహెద్, అండర్-14 విభాగం ఖోఖోలో ఉబేద్, విజయ్, నాగేంద్ర, కబడ్డీలో బాబీ, విజయ్, బాలికల విభాగంలో కావ్య, వాస్తవి, హిమవర్ష, అండర్-17 వాలీబాల్‌లో నంద, పహడ్ నియోజకవర్గ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరిని పాఠశాల పీడీ షామీర్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.


విజేతలతో ఉపాధ్యాయులు

మండల స్థాయి అథ్లెటిక్ పోటీలు ప్రారంభం


పరుగుపోటీలో పాల్గొన్న విద్యార్థినులు

పుల్లంపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎస్‌బీవీడీ సభ క్రీడా మైదానంలో శుక్రవారం మండల స్థాయి అథ్లెటిక్ పోటీలను ఎంఈవో చక్రధర్‌రాజు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ లీలాశ్రీహరి ప్రారంభించారు. 200 మంది క్రీడాకారులు రన్నింగ్, లాంగ్‌జంగ్, ట్రిపుల్ జంప్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, షాట్‌పుట్ తదితర పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులను డివిజన్‌స్థాయిలో జరిగే అథ్లెటిక్ పోటీలకు పంపనున్నట్లు పీడీలు నీలకంఠరావు, డాక్టర్ బాలశేఖర్, సాయిరాం, కనకదుర్గమ్మ, మయూరి జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలి

రాయచోటిటౌన్, అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపులు, అక్రమాలు, అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొనాలని సోషల్ కౌన్సి లర్ ఫిమాఅంజుమ్, పారా లీగల్ చంద్రకళ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట షిర్డీ సాయి మహిళా డిగ్రీ కళాశాలలో వన్‌స్టాప్ సెంటర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మహిళా సాధికారికతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మహిళలు అన్యాయాలు, అక్రమాలను ఎలా ఎదుర్కోవాలి. మహిళా సాధికారిత ఎలా సాధించాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపులను ఎలా ఎదుర్కొనాలన్న అంశాలను తెలియజేశారు. వీక్టీ -కంపెన్సేషన్ ఎలా వాడుకోవాలి, అది ఎవరికి వర్తిస్తుందో వివరించారు. వివాహానంతరం మానసికంగా, శారీరకంగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడంతోపాటు, మొబైల్ ఉపయోగాలు, , కెరీర్‌పై ఫోకస్, ఉన్నత విద్య తదితర అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బసమ్మ, అధ్యాపకులు, బాలికలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA
I.A.No. 714/2023
O.S. No. 181 / 2015

T. Mallikarjuna S/o Reddappa, Hindu Aged: 55 Years, Cultivation, Residing at Bayanapalli Village, Chintakommadinne Mandal, Kadapa Dist.. Plaintiff

Vs

1. G. Yagappa S/o annaiah, Hindu, Aged: 43 Years, Cultivation, Residing at Bayanapalli village, Chintakommadinne Mandal, Kadapa Dist .. 11వ రేస్పాండేంట్
2. E.V. Sudhakar S/o Chinna Subbarayudu, Hindu, Aged: 55 Years, Business, Residing at D.No.53/131 Kotthapeta, Rayachoti town and Mandal, Annamaiah Dist. 17వ రేస్పాండేంట్

నోటీసు

పై పిటీషన్‌లో పిటిషనరు రెస్టోర్ పిటీషన్ వేయడంలో జరిగిన ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై పిటీ షన్ దాఖలు చేసి ఉన్నారు. సదరుపై పిటీషన్‌లో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నఎడల 13-10-2025 తేదీన ఉదయం 10:30 గంటలకు, సదరు పిటీషన్‌లో 11వ రేస్పాండేంట్ మరియు 17వ రేస్పాండేంట్లు అయిన మీరు స్వయంగా గాని వకీలు ద్వారాగాని హాజరై మీ అక్షేపణలు తెలుపు కొనవలెను లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

// by order of the Hon'ble court//
V. RAMA MOHAN, K. RAMA MOHAN B.AKBAR ALI KHAN, KISHAN MANDIRAJU ADVOCATES, KADAPA.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గనులు మరియు భూగర్భ-శాఖ
జిల్లా స్థాయి ఇసుక కమిటీ, అన్నమయ్య జిల్లా

షార్ట్ టెండర్ నోటిఫికేషన్ (205/DLSC/2023, Dt:10.10.2025)

జిల్లా స్థాయి ఇసుక కమిటీ వారు, అన్నమయ్య జిల్లాలో ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాల్లో ఇసుక త్రవ్వకము (మాన్యువల్ పద్ధతిలో) మరియు ఇసుక రీచ్‌ల నుండి డిపోలకు/స్టాక్ పాయింట్లకు ఇసుక రవాణా (ట్రాక్టర్ల ద్వారా మాత్రమే) చేయుటకు, ఒక టన్నుకు (GSTతో కలిపి) కనిష్ఠంగా రూ.100/- మరియు గరిష్ఠంగా రూ.110/-గా రేట్లు నిర్ణయించడమైనది. ఆసక్తి గల వారు టెండర్ దరఖాస్తుల కోసం, ప్రతి రీచ్‌కు రూ.11,800/- చొప్పున "ఇసుక ఖాతా-2024, అన్నమయ్య జిల్లా" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి, సంబంధిత దరఖాస్తులను 10-10-2025 తేది ఉదయం 10.30 గంటల నుండి 15-10-2025 తేది సాయంత్రం 05.00 గంటల వరకు జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారి, రాయచోటి కార్యాలయపు పని దినముల నందు పొందవచ్చును లేదా ఈ టెండర్ డాక్యుమెంట్స్ వెబ్ సైట్: Enlance:http://annamayya.ap.gov.in/noticecategory/tenders/ నందు పొందవచ్చును. తదుపరి పూర్తి చేసిన సీల్డ్ టెండర్ దరఖాస్తులను 16-10-2025 తేదీన సాయంత్రం 05.00 గంటల లోపు, జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారి, రాయచోటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లో మాత్రమే వేయవలెను. ఈ సీల్డ్ టెండర్లు 17-10-2025 తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు తెరచి మరియు ఖరారు చేయబడును. ఈ టెండర్ వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారం జిల్లా స్థాయి కమిటీకి కలదు.

క్రమ సంఖ్య	ప్రదేశము పేరు & వివరములు	గ్రామం	మండలం	విస్తీర్ణం (హెక్టార్లలో)	ఇసుక త్రవ్వకములు చేయవలసిన పరిమాణం (MTS)
1	మదనగోపాలపురం	మదనగోపాలపురం	రాజంపేట	4.799	71985
2	కిత్వామంబాపురం	కిత్వామంబాపురం	రాజంపేట	4.676	70140
3	కుమరునిపల్లి	కుమరునిపల్లి	నందలూరు	4.900	73500
4	ఎర్రమనేనిపాలెం	ఎర్రమనేనిపాలెం	టి.సుండుపల్లి	1.729	25935
5	అడపూర్	అడపూర్	నందలూరు	3.490	52350

సం/- కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మరియు ఛైర్మన్
జిల్లా స్థాయి ఇసుక కమిటీ, అన్నమయ్య జిల్లా

కలెక్టర్‌తో శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్ భేటీ

రాజంపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను శ్రీశైలం ట్రస్టు బోర్డు ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేశ్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. జిల్లాలో ఉన్న పలు సమస్యలపై చర్చించారు. బీజేపీ నాయకులు శ్రీనివాసరాజు, జానం బాలాజీ, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన పోతుగుంట

రాయచోటి టౌన్ : భారతీయ జనతా పార్టీ నాయకుడు శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేశ్‌నాయుడు శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ధీరజ్ కునుబల్లిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్యలతో పాటు ప్రజా పోలీసు వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈయన వెంట బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు, బీజేపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, జానం బాలాజీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌తో చర్చిస్తున్న బీజేపీ నాయకులు

ఉపాధి క్లస్టర్ ఇన్‌చార్జికి సన్మానం

రైల్వేకోడూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): రైల్వేకోడూరు ఉపాధి ఏపీవో మృత్యుంజయరావు ఇటీవల రాజంపేట ఉపాధి క్లస్టర్ ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించడంతో రైల్వేకోడూరు ఉపాధి కార్యాలయంలో శుక్రవారం ఉపాధి మేట్లు, సిబ్బంది సన్మానించారు. మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివశంకర్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు కుమార్, శ్రీహరి, ప్రకాష్, కంప్యూటర్ అసిస్టెంట్లు బాలకృష్ణ, సుధాకర్, నాగమహేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పుల్లంపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలో శుక్రవారం పారిశుధ్య పనులను ఎంపీడీవో జయశ్రీ పరిశీలించారు. భావనా రుషి గుడి వద్ద వర్షపునీరు నిలిచి ఇబ్బందిగా ఉందని ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్థులు ఫిర్యాదు చేయగా, పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి, ఈవో ఆర్డీ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు నిబంధనలు తెలుసుకోవాలి

రాయచోటి(నేతాజీ సర్కిల్), అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సంబేపల్లె ఎస్ఐ రవికుమార్ తెలిపారు. శుక్రవారం సంబేపల్లె మండల కేంద్రంలో రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని తెలియజేశారు. కారు నడిపే వారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని తెలియజేశారు. రోడ్డు నిబంధనలు పాటించకుండా అతివేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ నేత కుమారుడి వివాహం

సుండపల్లె, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నేత చెన్నంశెట్టి వెంకటరమణ కుమారుడు భాస్కర్, త్రివేణి వివాహానికి శుక్రవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మేడా విజయశేఖర రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేశ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీశ్, జనసేన వీర మహిళ రెడ్డి రాణి, అసెంబ్లీ నాయకులు రామ శ్రీనివాస్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అజంతా రాణి, చప్పిడి రమేశ్ నాయుడు, టీడీపీ, బీజేపీ, జనసేన, వైసీపీ నాయకులు, చెన్నంశెట్టిపల్లె గ్రామస్తులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


వధూవరులను ఆశీర్వదిస్తున్న రాజకీయ ప్రముఖులు

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

రైల్వేకోడూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాష్ట్రం లోనే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మొదటి స్థానంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉన్నారని, రెండో స్థానంలో రైల్వేకోడూరు ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి పొందే వారు ఇచ్చిన ఫైల్స్ అన్ని వెంటనే అమరావతికి పంపించి వాటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని వత్తిడి తీసుకుని వస్తున్నామని తెలిపారు. రైల్వేకోడూరు-వెంకటగిరి రోడ్డు, పెనగలూరు దగ్గర సోమశిల వెనకజలాలకు సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామాలకు రోడ్లు, వీధి లైట్లు, దళితులు, గిరిజనులు, వెనకబడిన కులాల గ్రామాలకు మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టీడీపీ యువ నాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరుకు కావాల్సిన పనులు అన్నింటిని వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రూ. 32 కోట్లతో గుంజననదికి రక్షణ గోడ పనులు జరుగుతున్నాయని తెలిపారు. గుర్రప్పపాళెం లో-లెవల్ బ్రిడ్జి పనులు శర వేగంగా సాగుతున్నాయని తెలిపారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసున్న ఎమ్మెల్యే శ్రీధర్

అంబేడ్కర్ విగ్రహానికి నిప్పు.. అమానుషం

రైల్వేకోడూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం అమానుష చర్య అని రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పుల్లెల రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం రైల్వేకోడూరు అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కుట్రలు రాష్ట్రంలో పరాకాష్టకు చేరుకుంటున్నాయని తెలిపారు. పిచ్చి ముదరడంతో విగ్రహాలకు నిప్పుపెట్టి రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. కూటమిలో చిచ్చు పెట్టాలంటే వైసీపీ వల్ల కాదన్నారు. తాడేపల్లె ప్యాలెస్‌లో కూర్చున్న వ్యక్తికి ప్రజల గురించి, రాష్ట్రం బాగు గురించి తెలియదన్నారు. వైసీపీ ప్రభుత్వంతో చాలా మంది దళితులు చనిపోయారని, పలువురిని అక్రమంగా కేసుల్లో ఇరికించారని ఆందోళన వ్యక్తం చేశారు. దాడులు, అక్రమ కేసులు, చంపడాలు ఒక్కటే వైసీపీ నేర్చుకుందన్నారు. కుట్రలు, కుతంత్రాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ చెక్ పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తేనేపల్లి చిన్నా, దళిత నాయకులు ఓబిలి చంద్రమౌళి, బొబ్బిలి రాజేష్, సుబ్రహ్మణ్యం, శ్రీను, ఉమేష్, మోహన్‌సాయి, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న రమేశ్ తదితరులు

'చేనేతలకు ఉచిత విద్యుత్' అమలు చేయాలి

గాలివీడు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ హామీ అమలు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం చేనేత విభాగంరాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు వీరభాస్కర్, గాలివీడు మండల విద్యుత్ కార్యాలయంలో ఏఈ ఆవుల లక్ష్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నేతన్నల కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం జౌళిశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రతి నేతన్న కుటుంబానికి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం చేనేత విభాగం గాలివీడు మండల అధ్యక్షుడు శిబ్యాల వెంకట్రమణ, చేనేత కార్మికులు శివప్రసాద్, రెడ్డిబాబు, శంకర్, ఓర్సు వెంకట్రమణ, రాము, కృష్ణమూర్తి, వై. వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.


ట్రాన్స్‌కో ఏఈకి వినతి పత్రం ఇస్తున్న చేనేత సంఘం నాయకులు

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

రైల్వేకోడూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా రైల్వేకోడూరు విద్యాశాఖ అధికారి-2 సుందర్‌బాబు మాటాడుతూ విద్యార్థులు క్రీడల్లో బాగా రాణించి పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ నెల 18, 19 తేదిల్లో రాజంపేటలో నిర్వహించే డివిజన్ స్థాయి పోటీల్లో మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, అధికారులు

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

చిట్వేలి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని చిట్వేలి ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛత పరిరక్షణకు కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేని వన్నారు. ప్రతి యేటా వారిని సత్కరించుకోవడం పంచాయతీ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బాషా, నవీన్, పంచాయతి సిబ్బంది నరసింహా, వెంకటేశ్, శివ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి

జర్మనీలో అన్నమాచార్య విద్యార్థి ఇంటర్న్‌షిప్

రాజంపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న యు.జగదీష్ సెప్టెంబరు 14న నుంచి 28వ తేదీ వరకు జర్మనీలో నిర్వహించిన ఆటోపాల్ వింటర్ స్కూల్ గ్లోబర్ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ ఇంటర్న్‌షిప్‌కు ప్రో చాన్సలర్ సి.అభిషేక్‌రెడ్డి ప్రోత్సహించి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎన్.శివరామిరెడ్డి సమన్వయం చేయగా ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్‌కుమార్‌రెడ్డి మద్దతు అందించారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థి మెర్సిడెజ్, బెంజ్, ఫోర్డు, ఆడి కార్ల తయారీ యూనిట్లు, ట్క్సైల్ మాన్యుఫాక్టరింగ్ పరిశ్రమలను సందర్శించి ఆటోమేషన్, రోబోటెక్స్, ఆధునిక తయారీ సాంకేతికతలపై ప్రత్యేక శిక్షణ పొందారు. మాస్కోర్ ఎస్‌హెచ్ ఆఖెన్ విశ్వవిద్యాలయం, ఆర్‌డబ్ల్యూటీహెచ్ ఆఖెన్ విద్యాలయం (జర్మనీ)లను సందర్శించి విద్యార్థులు, పరిశ్రమల నిపుణులతో చర్చల్లో పాల్గొన్నారు. యూరోపియన్ ఆటోమొబైల్ పరిశ్రమ, పరిశోధన అవకాశాలు, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, ఇండస్ట్రీ 4.0, సాంకేతికతలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా చాన్సలర్ సి.గంగిరెడ్డి, వైస్ చాన్సలర్ ఈ సాయిబాబారెడ్డిలు ప్రోచాన్సలర్ పి.అభిషేక్‌రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రారంభోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
ప్రమాణస్వీకారం
వివాహ మహోత్సవం
ఉద్యోగ విరమణ
విదేశీయానం
స్వదేశాగమనం

ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి, అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందుబాటులో ఉన్నారు సంప్రదించండి.

పొలిటికల్ యాడ్స్
షష్టిపూర్తి మహోత్సవం
సినిమా యాడ్స్
శ్రద్ధాంజలి
లీగల్ యాడ్స్
ప్రభుత్వ ప్రకటనలు
క్లాసిఫైడ్స్

ప్రకటనలపై జి.యస్.టి. 5% అదనం

యూనిట్ కార్యాలయం
సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె
చెన్నూరు మండలం, కడప.
Cell: 9985411183, 9985411193, 9985411189.

ప్రాంతీయ కార్యాలయాలు :
కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134
కమలాపురం : 9985411183 | ప్రొద్దుటూరు : 9985921354, | పులివెందుల : 9985411183
జమ్మలమడుగు : 9985401296 | మైదుకూరు : 7989603861 | రాజంపేట : 9985411193
రాయచోటి: 9985411193 | బద్వేలు : 9985921375 | కోడూరు : 9985411193

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

రాజంపేట - A.C.O.: 99854 11312 | రాయచోటి - A.C.O. : 63006 38887 | రాయచోటి - S.R.: 99858 65573 | రైల్వేకోడూరు - S.R.: 98854 12462 | D.C.M. : 99854 11184

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఆదా

● సబ్‌కలెక్టర్ కల్యాణి



వస్తువుల ప్రదర్శనలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

మదనపల్లెటౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీతో దేశ ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతోందని సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మిషన్ కాంపౌండులో వాణిజ్య పన్నులశాఖ ఆధ్వర్యంలో తగ్గిన జీఎస్టీతో విక్రయిస్తున్న వస్తువుల ప్రదర్శనను ప్రారంభించిన సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ పన్ను స్లాబుల తగ్గింపుతో 12, 18 శాతం వున్న జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం 5 నుంచి తగ్గించిందన్నారు. నిత్యావసర వస్తువులు, ఔషధాలు, చిన్నకార్లు, ద్విచక్రవాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులు, తదితర 99 వస్తువుల గురించి వివరించారు. వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి మాట్లాడుతూ గత నెల 22 నుంచి జీఎస్టీ తగ్గింపు అమలులోకి వస్తోందని, జీఎస్టీ ధరలు తగ్గించినా వ్యాపారులు పాత ధరల ప్రకారం విక్రయిస్తే తమ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.సులోచన, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, జీఎస్‌టీఓ శివప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే జగన్ డ్రామాలు

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు



మీడియాతో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

మదనపల్లెటౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీని ప్రజలు మరచిపోతున్నారని, ఆ పార్టీ ఉనికి కోసమే వైఎస్ జగన్ మెడికల్ కళాశాలల వద్ద డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు దుయ్యబట్టారు. శుక్రవారం స్థానిక దేవతానగర్‌లోని టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గాడి తప్పిన మెడికల్ కళాశాల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించేందుకు చంద్రబాబు పీపీపీ విధానం అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కల్తీ మద్యం విషయంలో చంద్రబాబు నిక్కచ్చిగా వ్యవరిస్తున్నారన్నారు. తప్పు చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించడం లేద న్నారు. ఒక్క అవకాశం అంటూ ఐదేళ్ల పాటు అధికారం చలాయించిన జగన్ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నారని, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నారన్నారు. నెలకు రూ.2లక్షల జీతం తీసుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ విద్యాసాగర్, గుత్తికొండ త్యాగరాజు, రాటకొండ మధుబాబు, లీతఫ్, శ్యామల పాల్గొన్నారు.

గ్రామకంఠం ఆక్రమణపై ఫిర్యాదు

పెద్దతిప్పసముద్రం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కొండయ్యగారిపల్లె ప్రభుత్వ పాఠశాల వెనుక వైపు ఉన్న గ్రామకంఠంలో సర్వే నంబరు 644లో ఉన్న 4.21 సెంట్ల భూమిని కొందరు కబ్జా చేసి కంచె ఏర్పాటు చేసుకుంటున్నారని గ్రామస్థులు తహసీల్దార్ శ్రీరాములనాయక్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పూర్వం ఇక్కడ కోట ఉండేదని ఆ కోటను ధ్వంసం చేసి అక్కడ కొందరు నిర్మాణాలను సైతం చేపట్టారన్నారు. గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా నామమాత్రంగా చర్యలు తీసుకోవడంతో అక్రమణదారులు మళ్లీ ఆక్రమించేందుకు సిద్ధపడుతున్నారని ఆరోపించారు. గ్రామకంఠం భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని తమ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు క్రీడామైదానం, అంబేడ్కర్ భవన నిర్మాణానికి భూమిని కేటాయించాలని అధికారులను గ్రామస్థులు కోరారు. కాగా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు ఇదే విషయమై రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.

ఇక తాలూకా పక్కనే డీఎస్పీ కార్యాలయం



డీఎస్పీ కార్యాలయం నిర్మాణానికి చదును చేస్తున్న స్థలం

మదనపల్లె అర్బన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె డీఎస్పీ కార్యాలయం.. మదనపల్లె పట్టణం, తాలుకా పోలీసుస్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకోసం ఎంపిక చేసిన స్థలంలో ఎక్స్‌కవేటర్లతో చదును చేయించారు. త్వరలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేయడంతో అందరికీ అందుబాటులో డీఎస్పీ కార్యాలయం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఐలు కళా వెంకటరమణ, మహమ్మద్‌రఫీ, ఎస్ఐలు అన్సర్‌బాషా, శివకుమార్‌లు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

● శ్రీశైల ఆలయ చైర్మన్ రమేష్‌నాయుడు

గుర్రంకొండ, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): గుర్రంకొండ కోటలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయం, గణపతి, ఆంజనేయస్వామి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీశైల ఆలయ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు అన్నారు. అమిలేపల్లె వద్ద శుక్రవారం జరిగిన అక్కదేవతల పెద్ద పూజకు హాజరైన ఆయన మాట్లాడుతూ కోటలోని నరసింహస్వామి ఆలయం, గణపతి, ఆంజనేయస్వామి ఆలయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను తెప్పించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భక్తులకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేయించి భక్తిమార్గాన్ని పెంపొందిస్తామన్నారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. నిర్వాహకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేష్, పొత్తూరి శ్రీకాంత్, రామాంజులు, శేషాద్రినాయుడు, కిశోర్, జీవన్‌కుమార్, భరత్, అమరనాథ్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అక్కదేవతల పూజలో పాల్గొన్న చైర్మన్ రమేష్ నాయుడు

ఆ ప్రాజెక్టుకు ఒక్కరే దిక్కు

● ఏళ్ల తరబడి నియమించని సిబ్బంది
● వైసీపీ పాపాలే నిదర్శనం
● కూటమి ప్రభుత్వంలోనైనా తగిన సిబ్బంది వచ్చేనా ?

సుండుపల్లె, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కడప జిల్లాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుల్లో పింఛా (యర్రపురెడ్డి ఆదినారాయణరెడ్డి) జలాశయం ఒక్కటి. ప్రస్తుతం పింఛా ప్రాజెక్టు వర్షపు నీటితో కళకళలాడుతోంది. గత వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకపోవడం వలన పింఛా ప్రాజెక్టుకు శాపంగా మారింది. వేల ఎకరాల సాగు భూమికి సాగునీటిని అందించే ప్రాజెక్టుకు దిక్కే లేకుండా పోయింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులకు నీటి సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రాజెక్టు కాలువలు, చెరువులు, కుంటలు దీనస్థితికి చేరాయి. నీటి సంఘం అధ్యక్షులు నియామకం జరగకపోవడం, ప్రాజెక్టులు అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడంతో పింఛా అభివృద్ధికి దూరమైంది. పైగా గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రాజెక్టుకు తగిన సిబ్బందిని ప్రభుత్వాలు నియమించకపోవడం ప్రధాన సమస్యగా మారింది.



పింఛా ప్రాజెక్టు

ప్రాజెక్టు.. ఎప్పుడు ఎలా కట్టారంటే

1954వ సంవత్సరంలో మొదలు పెట్టి ఈ ప్రాజెక్టును 1960వ సంవత్సరంలో పూర్తి చేశారు. 1961 నుంచి పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేయడం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు సముద్ర నీటి మట్టానికి 965 అడుగుల ఎత్తులో ఉంది. 965 అడుగుల నుంచి 1004 అడుగుల ఎత్తు వరకు ప్రాజెక్టును నిర్మించారు. ప్రాజెక్టు మొత్తం సామర్థ్యం 0.327 ఎఫ్‌టీఎంసీలు. ఈ ప్రాజెక్టు కింద అధికారికంగా సుమారు 4 వేల ఎకరాల సాగు భూమి ఉంది. ఈ ప్రాజెక్టుకు రెండు ప్రధాన కాలువలు కలవు. కుడి, ఎడమ కాలువల ద్వారా ప్రాజెక్టులోని నీటిని రైతులకు అందిస్తారు. కుడికాలువకు 17 తూములు, ఎడమ కాలువకు రెండు బ్రాంచ్ ఛానల్స్ కలవు. మొత్తం అధికారికంగా 14 తూముల ద్వారా పంటలకు నీరు అందిస్తున్నారు.

ప్రాజెక్టుకు ఒక్కరే దిక్కు

ప్రాజెక్టు నిర్మించిన సమయంలో ఒక ఏఈఈతో పాటు ముగ్గురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, 10 మంది లస్కర్‌లు, ఒక ఎలక్ట్రీషియన్, ఒక ఫిట్టర్, ఒక వాచ్‌మెన్ ఉండేవారు. ప్రస్తుతం పింఛా ప్రాజెక్టుకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తప్ప ఎవరూ లేరు. వేల ఎకరాల సాగు భూమికి సాగునీటిని అందించే ప్రాజెక్టుకు తగినంత సిబ్బంది లేకపోవడం ప్రాజెక్టుకు తీరని నష్టాన్ని కలుగజేస్తోంది. ప్రస్తుతం ఒక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాత్రమే ఉన్నారు. లస్కర్లు లేకపోవడం వలన ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా సాగుకు నీటిని విడుదల చేస్తే ఆ నీరు రైతులకు పుష్కలంగా చేరే పరిస్థితి కనిపించడం లేదు. అధికారులు కూటమి ప్రభుత్వంలోనైనా కళ్లు తెరిచి ఫ్లస్ కార్లను నియమించాలని రైతులు కోరుతున్నారు.

సిబ్బందిని నియమించాలి

- అమ్మునాయక్, ఉత్తమ రైతు, ఆరోగ్యపురం



సిబ్బంది కొరత ప్రాజెక్టుకు శాపంగా మారింది. సిబ్బంది ఉంటే ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువలకు నీరు విడుదల చేసినప్పటి నుంచి చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరే వరకు బాధ్యత వహిస్తారు. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోతున్నాయి. కూటమి ప్రభుత్వం సిబ్బందిని నియమించాలి.

సిబ్బంది కొరత

- నాగేంద్రనాయక్, ఏఈఈ, పింఛా ప్రాజెక్టు



పింఛా ప్రాజెక్టుకు సిబ్బంది కొరత ఉంది. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కనీసం నలుగురు సిబ్బందిని ప్రాజెక్టుకు నియమిస్తే బాగుంటుంది.

ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగరాదు: కలెక్టర్

రాయచోటి(నేతాజీసర్కిల్), అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడా అన్యాయం జరగరాదని, జిల్లాలోని సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి కలెక్టర్ నిశాంత్‌కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసుల్లో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన కేసులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను, డీఎస్పీలను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని, దాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల బర్తీకి సంబంధించిన ఉమ్మడి జిల్లాలైన కడప, చిత్తూరులో పూర్తి చేయాలన్నారు. కాగా వాల్మీకిపురానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు దాదాపు 600 ఉన్నాయని, శ్మశానవాటికలు లేక నిమ్మనపల్లి రోడ్డులోని బాహుదానదిలో ఖననం చేస్తున్నారని, వర్షాలు పడితే ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని, వీలైనంత త్వరగా శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని డీవీఎంసీ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

దీనికి సంబంధించి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసులకు సంబంధించి ఎక్కడా అన్యాయం జరగకుండా పోలీసుశాఖ తరఫున చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, డీఆర్‌వో మధుసూదన్‌రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా అటవీశాఖ అధికారి, సాంఘీక సంక్షేమశాఖ అధికారి దామోదర్‌రెడ్డి, మదనపల్లి, రాజంపేట డివిజన్ల డీఎస్పీలు, డీఆర్డీఏ పీడీ, వ్యవసాయశాఖ అధికారి, డీవీఎంసీ కమిటీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలతో ఆరోగ్యవంతమైన సమాజం

● రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు

పీలేరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం సాకారమవుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రుకియా బేగం పేర్కొన్నారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పీలేరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన పోషణ్ మాహ్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పునాదులు ఏర్పడుతున్నాయన్నారు. కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంరక్షణకు అంగన్‌వాడీల్లో అందుతున్న సేవలు ఎనలేనివని, అంగన్‌వాడీ కార్యకర్తలు అవిశ్రాంత కృషి కారణంగా లక్షలాది మంది తల్లులు, చిన్నారులు ఆరోగ్యవంతులుగా తయారవుతున్నారన్నారు. సొంత కుటుంబాలను పక్కనపెట్టి విధి నిర్వహణలో భాగంగా ప్రజల పిల్లల్ని సొంత పిల్లల్లా చూసుకుంటూ వారిని భావి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని కొనియాడారు. ఆరోగ్యవంత సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా సెప్టెంబరు 12 నుంచి అక్టోబరు 12 వరకు పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ తమ పరిధిలోని ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పోషణ్ మాహ్‌లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అందులోని పోషకాహార తినుబండారాల గురించి అడిగి తెలుసుకున్నారు. పలువురు గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ రాజమ్మ, అధికారులు అనురాధ, స్వరూప, ఉమ, స్వర్ణ, అక్కాయమ్మ, శాంత, అన్నపూర్ణ, యశోదమ్మ, పీలేరు, కేవీపల్లె, కలకడ మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న రుకియా బేగం, ఐసీడీఎస్ అధికారులు

గంజి పోసుకుని.. చిన్నారికి గాయాలు



గంజి పోసుకుని గాయపడిన ఐదేళ్ల చిన్నారి

మదనపల్లెఅర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): గంజి శరీరంపై పోసుకుని ఓ చిన్నారి గాయపడిన సంఘటన ములకలచెరువు మండలంలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల మేరకు.. ములకలచెరువు మండలం, వేపురికోట పంచాయతీలోని నాగ రాజు, సుభాషిణిల కుమారుడు రుక్విత్(5) శుక్రవారం ఇంట్లో ఆడుకుంటూ ఒంటిపై గంజి పోసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు చిన్నారిని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

చోరీ కేసులో బాలురు అరెస్టు

గుర్రంకొండ, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణం చోరీ కేసులో ఇద్దరు బాలురలను శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రఘురాం తెలిపారు. గత నెల 17వ తేదీన పట్టణంలోని ఓ మద్యం దుకాణంలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ చోరీపై పోలీసులు కేసు నమోదు చేసి పలు విధాలా దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో గుర్రంకొండ వాసులు ఇద్దరు బాలురు చోరీ చేసినట్లు గుర్తించారు. వీరిపై కేసు నమోదు చేసి తిరుపతి బాలనేరస్తుల శిక్షణా కేంద్రానికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

మదనపల్లెటౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): బాలికల ఆరోగ్య పరిరక్షణకు తల్లిదండ్రులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు ప్రాధాన్యత ఇవ్వాలని సీడీపీఓ నాగవేణి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా హోప్ ఉర్దూ హైస్కూల్లో నిర్వహించిన సమావేశంలో సీడీపీఓ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనపై అమ లు చేస్తున్న చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ఏసీడీపీఓ సునీత మాట్లాడుతూ కౌమార దశ బాలికలకు ఆరోగ్య సూత్రాలు వివరించాలని, బాలికల హక్కు ల గురించి తెలియజేయాలన్నారు. వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం మహిళల నిరసన

బి.కొత్తకోట, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): బెంగళూరు రోడ్డు, బాబా టాకీస్ ఏరియాలో తాగునీటి సరఫరా లేదంటూ శుక్రవారం మహిళలు నడిరోడ్డుపై నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ నగర పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోయారు. రోడ్డుకు అడ్డంగా ఖాళీబిందెలతో మహిళలు బైఠాయించారన్న సమాచారంతో సీఐ గోపాల్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. అధికారులతో మాట్లాడి నీటి సరఫరాను తాత్కాలికంగా పునరుద్ధరించారు. ప్రభుత్వ తాగునీటి పథకం బోరుమోటారు మరమ్మతులకు గురవడంతో సమస్య తలెత్తిందని సిబ్బంది సీఐకి వివరించారు. దీంతో మహిళలు శాంతించి వెనుదిరిగారు.



ఖాళీబిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

మదనపల్లెఅర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ మహమ్మద్ రఫీ తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు.. సత్యసాయి జిల్లా, కదిరి మండలం, సున్నపుగుట్ట తండాకు చెందిన భాగ్యమ్మ(35) సెప్టెంబరు నెలలో తన తమ్ముడు తిరుపతిలో ఉన్న భాస్కర్‌నాయక్ ఇంట్లో ఉంటూ అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందిందన్నారు. ఆరోగ్యం చూపించుకుని గత నెల 24 తేది నుంచి మదనపల్లె పట్టణం, బుగ్గకాలువలో తన స్నేహితురాలు పూర్ణ ఇంట్లో ఉండేది. అనంతరం ఈ నెల 7 నుంచి కనిపించడం లేదని, ఆమె తమ్ముడు భాస్కర్‌నాయక్ గురువారం ఫిర్యాదు చేయగా శుక్రవారం అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

క్యారమ్స్ పోటీలు ప్రారంభం



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): నందలూరు రైల్వే కేంద్రంలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా లెవల్ క్యారమ్స్ పోటీలను శుక్రవారం ఎంపీపీ మేడా విజయ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బీఎస్ శంకర్, సభ్యులు ఆర్ముగం విశ్వనాథ్, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, వేపగుంట సామ్రాజ్, నాగభూషణం, శివకోటి, గురుప్రసాద్, జంగంశెట్టి హరిప్రసాద్, ముమ్మడిశెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.60 కోట్లతో భవన నిర్మాణం



ముష్టూరు కస్తూర్బా పాఠశాల ఆవరణంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ భవన నిర్మాణం

నిమ్మనపల్లి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ముష్టూరులో వున్న కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ విద్యార్థినుల కోసం రూ.1.60 కోట్లతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు సమగ్రశిక్షా అభియాన్ ఏఈ నాగభూషణం, ప్రిన్సిపాల్ మునివెంకటమ్మ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో తల్లిదండ్రులను కోల్పోయి మధ్యలోనే చదువు మానేసి ఇంటి దగ్గర వున్న విద్యార్థినులను చేర్పించి వారికి నాణ్యమైన విద్యను అందివ్వడమే ప్రభుత్వ ముఖ్యఉద్దేశమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోని రాగానే రూ.90 లక్షలతో ప్రహరీ నిర్మించిందన్నారు. ఇంటర్మీడియేట్ ప్రవేశ పెట్టడంతో పాఠశాలలో గదుల సరిపోడం లేదన్నారు. దీంతో ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ కింద ఇంటర్ తరగతులకు నూతన భవనం ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి రూ.1.60 కోట్లను మంజూరు చేసిందన్నారు. కాగా నెల రోజులుగా భవన నిర్మాణ పనులు ఊపందుకున్నాయని త్వరలోనే భవనం నిర్మించి ఇంటర్ తరగతులు ప్రాంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసింస్టెట్ వరప్రపాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు బ్రేక్

వీరబల్లి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మాండవ్యనది నుంచి ఇసుక అక్రమ రవాణా చేయకుండా స్థానికులు అడ్డుకున్నారు. నదిలోకి ట్రాక్టర్లు వెళ్లకుండా శుక్రవారం జేసీబీ సాయంతో దారికి అడ్డంగా మట్టితో అడ్డుకట్ట వేశారు. ఇసుక అక్రమ రవాణా ఇలాగే కొనసాగితే తాగడానికి నీళ్లు ఉండవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికటాలని కోరుతున్నారు.



మాండవ్యనదిలోకి ట్రాక్టర్ రాకుండా జేసీబీతో అడ్డుకట్ట వేస్తున్న గ్రామస్థులు



‘ఆమె’కు అనారోగ్యం!

- స్వస్త్‌నారీ లక్ష్యంగా.. సేవలు అందించగా
- క్యాన్సర్, రక్తపోటు, మధుమేహ బాధితులు అధికం
- వైద్య శిబిరాల్లో ప్రాథమికంగా గుర్తింపు

ప్రొద్దుటూరు రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కుటుంబ బాధ్యతలలో తలమునకలైన అతివలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని స్వస్త్‌నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్యశిబిరాల్లో బహిర్గతమైంది. మహిళలకు మెరుగైన సేవలు, ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేశాయి. ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం సహకారం లక్ష్యంగా గత నెల 17 నుంచి ఈనెల 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య, ఆరోగ్యశిబిరాలు నిర్వహించారు. సాధారణ పరీక్షలతో పాటు గర్భిణీలకు ప్రశూతి చెకప్‌లు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, ఓరల్ క్యాన్సలర్లకు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. కంటి పరీక్షలు, పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, ఆరోగ్య జీవన శైలి గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను చేపట్టారు. శిబిరాల్లో స్పెషలిస్టు వైద్యులతోపాటు అన్ని పీహెచ్‌సీలలోని వైద్యాధికారులతో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి మహిళల ఆరోగ్యంపై నివేదికలు సిద్ధం చేశారు. ఐసీడీఎస్ సహకారంతో గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ బాలికలకు పౌష్టికాహారం, పరిపూర్ణ ఆహార భద్రత వంటి వాటిపై జాగృతి చేశారు. ఈ వైద్యశిబిరాలలో క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం బారిన పడి ఎక్కువ మంది మహిళలు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. రక్తహీనత సమస్య మహిళలను ప్రధానంగా వెంటాడుతోంది.

కడప జిల్లా వ్యాప్తంగా 479 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వీటిలో 387 శిబిరాలు విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల ద్వారా, మిగిలినవి పీహెచ్‌సీలు, యూపీఎస్‌సీ, సీహెచ్‌సీ, ఏహెచ్, డీహెచ్, జీజీహెచ్‌లలో వైద్యశిబిరాలను నిర్వహించి లక్ష మందికిపైగా మహిళలకు పరీక్షలు చేపట్టారు. వీరిలో మధుమేహం 37,999, రక్తపోటు 39,979 మంది, నోటిక్యాన్సర్ 23,490, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ 15,848, బ్రస్ట్ క్యాన్సర్ 21,724 మందికి ప్రాథమికంగా స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహించారు. 3,135 మందికి టీబీ పరీక్షలు, గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలు, మహిళలు 33,036 హిమోగ్లోబిన్ పరీక్షలు, 551 మందికి సికిల్‌సెల్ అనిమియా ఉన్నట్లు గుర్తించారు. ఏబీడీఎం, పీఎంజేఎవై రిజిస్ట్రేషన్లు 4,282 చేయించగా 13,775 మంది ఇతర వైద్యసేవలు పొందారు. వివిధ దశల్లో ఉన్న 6,161 మంది గర్భిణులకు వైద్యసేవలు అందించి పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, టీకా, మానసిక, శారీరక శుభ్రత, శరీర దారుఢ్యం వంటి ఆరోగ్యకరమైన రోజువారి ఆచారాలను జీవితంలో సమ్మేళనం చేసుకునేలా ప్రోత్సహించారు. 425 మందికి ఎంసీపీ కార్డులను జారీ చేశారు.

తాజాగా మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ వైద్యశిబిరాల్లో దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నట్లు గుర్తించారు. ఇప్పటికే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారితోపాటు కొత్తవారికి శిబిరాల్లో పరీక్షలు నిర్వహించారు. అనారోగ్య సమస్యలకు ప్రధానంగా మానసిక, శారీరక ఒత్తిడి, జంక్‌ఫుడ్, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం, అధిక బరువు, జన్యుపరమైన కారణాలని వైద్యులు చెబుతున్నారు.



జీవన శైలిలో మార్పు చేసుకుంటే..

భర్త, పిల్లలు, అమ్మానాన్నలని కంటికి రెప్పలా ఎలా కాపాడుకుంటారో అదే విధంగా తమ ఆరోగాన్ని పదిలం చేసుకునేందుకు మహిళలు జాగ్రత్తలు పాటించాలి. జీవన శైలిలో మార్పులు రావాలి. రోజుకు 40 నిమిషాలపాటు వ్యాయామం చేయడం, ఇంటిలోనే కొంత సమయం యోగా, ధ్యానం వంటివి అలవాటు చేసుకోవాలి. ఉప్పుకారం తగ్గించి పండ్లు, ఆకు కూరలు, మిల్లెట్ల వాడకాన్ని పెంచాలి.

- డాక్టర్ శశిభూషణ్, జిల్లా నోడల్ ఆఫీసర్,స్వస్త్‌నారీ, సశక్త్‌పరివార్ అభియాన్

ఉల్లి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

కడప కలెక్టరేట్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉల్లి పంట సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్నారని, కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాశ్‌రెడ్డి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిని కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాద్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాష, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో కలసి కలెక్టరేట్‌కు వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ ఉల్లి పంట క్వింటా రూ.1200లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 15లోగా ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితో జీవన ప్రమాణాలు

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): చక్కటి జీవనశైలి, ఆరోగ్యకరమైన అలవాట్లు, సహజ సిద్ధమైన ఉత్పత్తులతో తయారైన మందులను వినియోగించి ఆయు ప్రమాణాన్ని పెంచుకోవచ్చని హైదరాబాద్‌కు చెందిన వెల్నెస్ కోచ్ జేసీ రెడ్డి తెలిపారు. శుక్రవారం యోగివేమన విశ్వవిద్యాలయం సైన్స్ బ్లాక్ సెమినార్ హాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల అల్లం దుంపల సారంతో సహజ సిద్ధమైన క్యాప్షన్స్ రూపంలో ఉన్న ఈఆర్-4 మందు, బీపీ, థైరాయి డ్, క్యాన్సర్, కీళ్ల నొప్పులువంటి వ్యాధులకు చక్కగా పనిచేస్తుందన్నారు. ఈ మందును ప్రతి ఒక్కరు వినియోగించవచ్చన్నారు. మలేషియా కేంద్రంగా వోల్టాన్ ఇంటర్నేషనల్ సంస్థలో తయారైన ఈ మందు గురించి పరిశోధకులు 104 పరిశోధన పత్రాలను రాసి ధ్రువీకరించారన్నారు. అనంతరం ఆయన పలువురి సందేహాలను నివృత్తి చేశారు.

అంతర్ జిల్లా ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగలు అరెస్టు

మైదుకూరు అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కడప, నెల్లూరు జిల్లాలలో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులకొట్టి అందులో ఉన్న రాగి తీగలను చోరీ చేసే ఆరుగురు అంతర్ జిల్లా దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. నెల్లూరు జిల్లా అక్కమాంబపురం పొదలకూరులకు చెందిన వెంకటే శ్వర్లు, రాజేష్‌లు రాజంపేట మండలం మందపల్లిలో కల్లు తీసుకొని జీవనం సాగించేవారు. అన్నమయ్య ప్రాజెక్ట్ మునకలో పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులకొట్టి అందులో ఉన్న కాపర్‌వైర్ అమ్ముకోవడం ద్వారా సులభంగా డబ్బులు రావడం గమనించారు. వీళ్లు తమ స్నేహితులైన పంది శ్రీనివాసులు, పులగల చిన్నమస్తానయ్య, ఉయ్యాల పోతురాజు, గంగోడి దేవకుమారుతో కలిసి మైదుకూరు డివిజన్ పరిధిలో పగలు సమయంలో మోటారు సైకిళ్లలో రెక్కీ నిర్వహిస్తారు. రాత్రి సమయంలో వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులకొట్టి అందులో ఉన్న కాపర్‌వైర్‌ను కొంత అమ్ముకునేవారు. మిగతా కాపర్‌వైర్‌ను కరిగించి ముద్ద లుగా చేసి విక్రయించేవారు. ఈక్రమంలో బ్రహ్మంగారిమఠం వద్ద ఈశ్వరీదేవి గుహ సమీపంలో ఉండగా అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరి వద్ద నుంచి సుమారు రెండు లక్షలు విలువచేసే 150 కేజీల రాగివైర్లు, 150 కిలోల బరువుగల కరెంటు తీగలను, మూడు మోటారు సైకిళ్లు, ఒక అశోక్ లైలాండ్ గూడ్స్ వాహనం స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. కాగా, వీరికి 19 కేసులలో ప్రమేయం ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సీఐ రమణారెడ్డి, ఎస్‌ఐలు చిరంజీవి, సుబ్బారావు, శివప్రసాద్, సిబ్బందిని అభినందించారు.



అరెస్టు చేసిన నిందితులను చూపుతున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్

ప్రైవేటు రంగంలో స్థానిక రిజర్వేషన్లు అమలు చేయాలి



మాట్లాడుతున్న ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

ప్రొద్దుటూరు టౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రైవేటు రంగంలో 75 శాతం స్థానిక రిజర్వేషన్లను అమలు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఎన్జీవో హోంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ 2019లో 75 శాతం స్థానిక రిజర్వేషన్లను అమలు చేస్తూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రైవేటు కంపెనీలు భూములు, రాయితీలు, సబ్సిడీలు పొందుతూభారీగా ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు. ప్రైవేటు సంస్థలు స్థానిక ప్రజలకు రిజర్వేషన్ సౌకర్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలు సాంఘిక, రాజకీయ ఆర్థిక రంగాల్లో రాజ్యాధికారం సాధించడానికి ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. భూమిలేని పేదలకు సాగుభూమి, ఇంటి స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దరాజు, నాగేంద్ర, నారాయణస్వామి, పసుపులేటి శివక్రిష్ణ, చంద్రబాబు, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గనులు మరియు భూగర్భశాఖ
జిల్లా స్థాయి ఇసుక కమిటీ, అన్నమయ్య జిల్లా

షార్ట్ టెండర్ నోటిఫికేషన్ (205/DLSC/2023, Dt:10.10.2025)

జిల్లా స్థాయి ఇసుక కమిటీ వారు, అన్నమయ్య జిల్లాలో ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాల్లో ఇసుక త్రవ్వకము (మాన్యువల్ పద్ధతిలో) మరియు ఇసుక రీచ్‌ల నుండి డిపోలకు/స్టాక్ పాయింట్లకు ఇసుక రవాణా (ట్రాక్టర్ల ద్వారా మాత్రమే) చేయుటకు, ఒక టన్నుకు (GSTతో కలిపి) కనిష్ఠంగా రూ.100/- మరియు గరిష్ఠంగా రూ.110/-గా రేట్లు నిర్ణయించడమైనది. ఆసక్తి గల వారు టెండర్ దరఖాస్తుల కోసం, ప్రతి రీచ్‌కు రూ.11,800/- చొప్పున "ఇసుక ఖాతా-2024, అన్నమయ్య జిల్లా" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి, సంబంధిత దరఖాస్తులను 10-10-2025 తేది ఉదయం 10.30 గంటల నుండి 15-10-2025 తేది సాయంత్రం 05.00 గంటల వరకు జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారి, రాయచోటి కార్యాలయపు పని దినముల నందు పొందవచ్చును లేదా ఈ టెండర్ డాక్యుమెంట్స్ వెబ్ సైట్: Enlance:http://annamayya.ap.gov.in/noticecategory/tenders/ నందు పొందవచ్చును. తదుపరి పూర్తి చేసిన సీల్డ్ టెండర్ దరఖాస్తులను 16-10-2025 తేదీన సాయంత్రం 05.00 గంటల లోపు, జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారి, రాయచోటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లో మాత్రమే వేయవలెను. ఈ సీల్డ్ టెండర్లు 17-10-2025 తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు తెరచి మరియు ఖరారు చేయబడును. ఈ టెండర్ వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారం జిల్లా స్థాయి కమిటీకి కలదు.

క్రమ సంఖ్య	ప్రదేశము పేరు & వివరములు	గ్రామం	మండలం	విస్తీర్ణం (హెక్టార్లలో)	ఇసుక త్రవ్వకములు చేయవలసిన పరిమాణం (MTS)
1	మదనగోపాలపురం	మదనగోపాలపురం	రాజంపేట	4.799	71985
2	కిత్సామంబాపురం	కిత్సామంబాపురం	రాజంపేట	4.676	70140
3	కుమరునిపల్లి	కుమరునిపల్లి	నందలూరు	4.900	73500
4	ఎర్రమనేనిపాలెం	ఎర్రమనేనిపాలెం	టి.సుండుపల్లి	1.729	25935
5	అడపూర్	అడపూర్	నందలూరు	3.490	52350

సం/- కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మరియు ఛైర్మన్
జిల్లా స్థాయి ఇసుక కమిటీ, అన్నమయ్య జిల్లా

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

పులివెందుల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): పులివెందుల పట్టణానికి చెందిన వినయ్‌కుమార్ (35) అప్పులబాధ తాళలేక విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి వివరాల్లోకెళితే.... పులివెందుల పట్టణంలోని నగరిగుట్టకు చెందిన వినయ్ అప్పులు ఎక్కువ కావడంతో బుధవారం బీరుబాటిల్లో విషద్రావణం కలుపుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన చుట్టుపక్కల వారు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కడపకు రెఫర్ చేశారు. గురువారం అర్ధరాత్రి ప్రాంతంలో వినయ్ మృతి చెందారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సీతారామిరెడ్డి తెలిపారు.

ప్రైవేటు ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

వినయ్ మృతికి పులివెందులలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణమని మృతుడి బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకొని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. అయితే ఆసుపత్రి సిబ్బంది మృతుడి కుటుంబ సభ్యులతో చర్చలు జరపడంతో వారు అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఇందుకు యాజమాన్యం కొంత డబ్బు ముట్టజెప్పి పంపించినట్లు సమాచారం. ఈ సంఘటనపై ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

విషద్రావణం తాగి వృద్ధుడు...

కలసపాడు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముద్దంవారిపల్లెకు చెందిన కొండెపోగు ప్రకాశం (60) అనే వృద్ధుడు విషద్రావణం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, పోలీసుల వివరాల మేరకు.. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన ప్రకాశంకు మతిస్థిమితం కూడా సరిగా లేదు. దీంతో గురువారం విషద్రావణం తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వల్లూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కడప - తాడిపత్రి ఈత చెట్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పుల్లారెడ్డిపేటకు చెందిన భూసిరెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు బూసిరెడ్డి తన సొంత పనుల మీద నడుచుకుంటూ వెళుతుండగా వెనుకవైపు కరివేపాకు లోడుతో వెళుతున్న ఐచర్ వాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108లో చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. బంధువులు స్థానిక పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మద్యం దుకాణంలో చోరీ

మైదుకూరు అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మైదుకూరు పట్టణం బద్వేల్ రోడ్డులో ఉన్న విజయదుర్గ వైన్స్‌లో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుకాణం తాళాలు పగులకొట్టి రూ.40వేల నగదు, 10 కేసుల మద్యం సీసాలను దొంగలించారు. శుక్రవారం ఉదయం 10గంటలకు దుకాణం తెరవడానికి వెళ్లిన యజమాని పామిడి నరేంద్రయాదవ్ చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో లారీ దగ్ధం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కడప క్రైం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రాజంపేట బైపాస్ రోడ్డులోని రామాంజనేయపురం వద్ద బుధవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో లారీలోని బ్యాటరీ నుంచి మంటలు చెలరేగి లారీ మొత్తం దగ్ధమైనట్లు కడప అగ్నిమాపకశాఖ అధికారి యోగేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు.. నెహ్రూనగర్‌కు చెందిన మాలే శివకు చెందిన 14 టైర్ల లారీని రామాంజనేయపురం పెట్రోలు బంకు సమీపంలో పార్కింగ్ చేసి తన డ్రైవరుతో కలిసి ఇంటికి వెళారు. అర్ధరాత్రి లారీలోని బ్యాటరీ వద్ద వైర్లు షార్ట్‌సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు తమ సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తీసుకున్నారు. బాధితుడు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దాదాపు 20లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

బస్సును క్రేన్‌తో పక్కకు తొలగిస్తున్న దృశ్యం



ఎర్రగుంట్ల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సుకు ఒక్కసారిగా బ్రేక్ ఫెయిల్ అయ్యింది. అయితే డ్రైవర్ అప్రమత్తతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సంఘటన చిలమకూరు సమీపంలో చోటుచేసుకుంది. వివరాలిలా... ప్రొద్దుటూరుకు చెందిన ఏఆర్ ట్రావెల్ బస్సు బెంగళూరు నుంచి ప్రొద్దుటూరు వస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున చిలమకూరు సమీపంలోకి రాగానే బ్రేక్ ఫెయిల్ అయ్యింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న లారీ డ్రైవర్ గమనించి లారీని నిలిపాడు. బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సును రోడ్డుకు అడ్డంగా తిప్పడంతో లారీకి ముందు భాగంలో స్వల్పంగా ఢీకొట్టి ఆగిపోయింది. దీంతో పెద్దప్రమాదం తప్పింది. బస్సులో 12మంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుకు అడ్డంగా బస్సు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్‌జాం అయ్యింది. సీఐ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు క్రేన్ సహాయంతో బస్సును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

జీఎస్టీ 2.0 అమలును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి



ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జ్ఞానానందరెడ్డి

పులివెందుల రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 2.0 అమలును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పులివెందుల వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ జ్ఞానానందరెడ్డి ప్రజలకు సూచించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్స్‌లో భాగంగా టీవి, ఏసీ, మానిటర్లు తదితర ఎలక్ట్రానిక్స్ వస్తువలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏసీ జ్ఞానానందరెడ్డి మాట్లాడుతూ వ్యాపారులకు అవగాహనకల్పించడం, టెక్నాలజీ ఆధారిత పన్ను వ్యవస్థను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ఈ ప్రదర్శన శనివారం కూడా కొనసాగుతుందని వ్యాపారులు, ప్రజలు హాజరై లబ్ధిపొందాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ రాముడు, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు రాజశేఖర్‌రెడ్డి, పుష్పలీల, స్వరాజ్యలక్ష్మి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి మార్కెట్ యార్డులో ఈ-నామ్

పులివెందుల రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ యార్డులో ఈనెల 15వ తేదీ బుధవారం నుంచి ఈ-నామ్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, మార్కెట్‌యార్డు చైర్మన్ అమర్‌నాథ్‌యాదవ్‌లు తెలిపారు. శుక్రవారం మార్కెట్‌యార్డు కార్యాలయంలో చీనీ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు ఈ-నామ్ అమలుకు బ్రేక్ పడిందని, ఇకపై ఖచ్చితంగా అమలు అవుతుందన్నారు. ఈ-నామ్ వ్యవస్థ అమలైతే చీనీ రైతులు ఎవరూ నష్టపోరన్నారు. రైతులకు ఈ-నామ్ ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. ఏడీఏ అజాద్‌వలి, ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రరెడ్డి, మార్కెట్‌యార్డు సెక్రటరీ శ్రీధర్ పాల్గొన్నారు.



జొన్న పంటకు ‘కత్తెర’

కత్తెర పురుగు సోకిన జొన్న పంట



పురుగుల బెడదతో ఆందోళనలో రైతులు

రాజుపాలెం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రబీలోసాగైన జొన్న పంటకు కత్తెరపురుగు ఆశించడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందళన చెందుతున్నారు. పంటకు మందులు పిచికారి చేసినా పురుగు ఉధృతి తగ్గడం లేదని చెబుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 500 ఎకరాల పైబడి జొన్న పంట సాగులో ఉంది. పంట సాగు చేసి నెలరోజులు అయ్యిందని, కత్తెర పురుగు ఉధృతి ఎక్కువ కావడంతో ఏపుగా పెరగడం లేదని రైతులు వాపోతున్నారు. దీనిపై ఏవో శివరామక్రిష్ణరెడ్డిని వివరణ కోరగా.. జొన్న పంటలో గత మూడేళ్ల నుంచి కత్తెర పురుగు సోకుతోందన్నారు. పురుగుల నివారణకు ఎకరాకు 300 ఎంఎల్ లార్విన్ మందు పిచికారి చేయాలన్నారు. మొక్కలు తడిచే విధంగా మందు పిచికారి చేయడం ద్వారా ఈ పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. అదే విధంగా వాతావరణంలో మార్పు కూడా రావాలని తెలిపారు. పంట రోజులు తక్కువగా ఉన్నందున పురుగు ఉధృతి ఉన్నా దిగుబ డికి ఇబ్బంది ఉండదన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF SURNAME
I, Aduluru Babu (Old Name) S/o Aduluru Subbaraju R/o. 2-12, Raju Street, S.B.R Puram, Vadamalapeta Mdl, Tirupati Dt. AP-517571. I Changed My Surname To Adluru Babu (New Name) S/o Aduluru Subbaraju. Henceforth I Will Be Known As Adluru Babu (New Name)
AJT - 1704

CHANGE OF NAME
I, Mulentolla Kumari (Old Name) W/o Mulentolla Kumar R/o D.No:3-31, Ramachandra Nagar, Chennaiahgunta, Mangalam, Tirupati - 517507, Tirupati Dist, Andhra Pradesh. I Changed My Name To Mulentolla Santhamma. Henceforth, I Will Be Known as Mulentolla Santhamma.
AJT - 1706

HEALTH CARE
డా॥కె.కీర్తన(M.D., Pediatrics, SVMS &Ex Senior Resident, RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్న పిల్లల వైద్యనిపుణులు. 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. శ్రీ విష్ణు చిన్న పిల్లల హాస్పిటల్, మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డికాలనీ, తిరుపతి. సెల్: 63035 53359
AJT - 1703

పాసుపోర్టు పోయినది
మునగచెర్ల విజయ నాయుడు తండ్రి పుల్లమ నాయుడు, D.No.22-11-203/3, పూలవానిగుంట, ఆటోనగర్ దగ్గర, తిరుపతి టౌన్ & జిల్లా, ఆంధ్ర ప్రదేశ్., పాసుపోర్టు నెం.M405013, జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి తిరుపతికి ఆటోలో వెళ్తుండగా పోయినది.దొరికినవారు అందజేయగలరు
Ajc-249938

PLOT FOR SALE
కుర్రకాలవ వాసు దేవరాజు లే-అవుట్, తిరుపతి ఎయిర్‌పోర్టు దగ్గర 36x60=60 అం., ఈస్ట్ ఫేసింగ్ తుడా అప్రూవల్ ప్లాట్ అమ్మబడును. ఒక అంకణం 65000, డైరెక్ట్ ఓనర్. 80724 85342
AJT - 1700

PLOT FOR SALE
తిరుపతి రేణిగుంట ఇంటర్నేషనల్ Airport తుడా ఫైనల్ అప్రూవడ్, సిగ్నేచర్ గార్డెన్స్ ఎదురుగా, ఎలక్ట్రానిక్స్ సిటీ ప్రక్కన సెమి కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును. నేరుగా సంప్ర:80967 83848.
AJT -1698

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246743

HOUSE FOR SALE
జీవకోన, రాజీవ్ గాంధీ కాలనీ, మసీదు పక్కన, ఉత్తరం మరియు దక్షిణం ముఖముల 30 అంకణాల ఇల్లు అమ్మబడును. సంప్ర. : 96423 41823
AJT - 246087

CHANGE OF SURNAME
I, Dodla Muni Krishnaiah Suneetha (Old Name) W/o Badi Sreenivasulu, R/o. 1-50, Mallamgunta, Chiguruvada, Tirupati Rural, Tirupati Dt. AP-517501. I, Changed My Surname To Badi Suneetha (New Name) W/o Badi Sreenivasulu, Henceforth I Will Be Known As Badi Suneetha (New Name)
AJT - 1705

CHANGE OF NAME
I, VETTI RAJA, S/o V POONGANAIAH, R/o D.No.108-1, Eguvaputturu Village, Kotamanagapuram Post, K.V.B. Puram Mandal, Tirupati Dist., AP. my daughter name changed from V R NIVEDHA (my daughter old name) to VETTI DIVYA SREE (my daughter new name).
AJT - 1709

CHANGE OF NAME
I, Syed Riyajuddin (Old Name), S/o. Syed Mohammed Sharrif , R/o: 8-167/2, Bugga Street, Renigunta – 517 520, Tirupati Dist, A.P., Hereby Declare That I Have Changed My Name As SYED RIYAZUDDIN (New Name), S/o Syed Mohammed Sharrif.
AJT - 1707

WANTED
ఈశ్వర్ ఏజెన్సీ చంద్రగిరి నందు పనిచేయుటకు అనుభవం గల టెలికాలర్స్ (M/F) కావలెను. జీతం 25K+More ఇన్సెంటీవ్స్. సెల్: 94410 74755
AJT - 1695

Lease కు ఇవ్వబడును
తిరుపతిలోని రేణిగుంట రోడ్డు నందు నిస్సాన్ కారు షో రూమ్ ప్రక్కన (నారాయణాద్రి) హాస్పిటల్ ఎదురుగా గల 106x82 కొలతలు గల ఖాళీ జాగా Rent / Lease కు ఇవ్వబడును. సంప్ర. : 9440881396
AJT - 239988

CHANGE OF NAME
★ I, NARRAVULA SRINIVASULU S/o. NARRAVULA RAMAIAH, R/o. Vakyam Village, Daggavolu Post, Balayapalli Mandal, Tirupathi District, Andhra Pradesh - 524 407, I intended to change my name from NARRAVULA SRINIVASULU to NARRAVULA SRINIVAS CHOWDARY, for all records purpose.
AJH-003514

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

అరగంటలోనే అంతా ఫినిష్

- సమావేశానికి వచ్చారు - సంతకం పెట్టి వెళ్లారు...!
- నామమాత్రంగా మండల సమావేశం



ప్రజాప్రతినిధులు వెళ్లిపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు

గుర్రంకొండ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రతి మూడు నెలలకు ఒక మారు జరగాల్సిన మండల అభివృద్ధి సమావేశం అరగంటలోనే ముగిసింది. శుక్రవారం గుర్రంకొండ మండల సమావేశం నామమాత్రంగా సాగింది. ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై గళమెత్తకుండానే ముగిసింది. సమస్యలు అడగాల్సిన ఎంపీటీసీలు, సర్పంచులు సమావేశం ప్రారంభం కాగానే వెళ్లిపోయారు. దీంతో అరగంటలోనే సమావేశం ముగిసింది. మండలంలో 12 మంది ఎంపీటీసీ, 15 మంది సర్పంచులున్నారు. ప్రతి మూడు నెలలకోసారి జరిగే మండల మీట్‌కు ఏడుగురు ఎంపీటీసీ, ఇద్దరు సర్పంచులే హాజరవుతున్నారు. సమావేశం వాయిదా పడకుండా కోరం కోసమే హాజరవుతున్నారు. వీరంతా సమావేశానికి వచ్చేది హాజరు పట్టికలో సంతకం వెళ్లిపోయేందుకే. దీంతో గ్రామాల్లో ప్రజల సమస్యలను అడిగేవారుకానీ, నిలదీసేవారుకానీ లేక మండల మీట్ వెలవెలబోతోంది. మండల అధికారులు తమ ప్రగతిని చదవడం, సమస్యలుంటే అడగమని చెప్పడంతోనే సరిపోతోంది. సమస్యలను అడగాల్సిన సభ్యులు లేకపోతే అధికారులను ఎవరు ప్రశ్నించాలో తెలియడం లేదు. సింగిల్ విండో చైర్మన్ మూర్తిరావు మాట్లాడుతూ తదుపరి సమావేశాల్లోనైనా ఎంపీటీసీలు, సర్పంచులు హాజరై సమస్యలపై చర్చించేలా చూడాలని ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డికి సూచించారు. తహసీల్దార్ లక్ష్మీప్రసన్న, ఎంపీపీ సీతమ్మ, అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రోడ్లను పట్టించుకోండి సారూ... !

- రోడ్లు గుంతలమయం
- మలుపులు ప్రమాదకరం
- ఏపుగా పెరిగిన కంపచెట్లు



రెడ్డివారిపల్లె, మర్రెడ్డిగారిపల్లె ప్రాంతాల్లో రోడ్డు కనిపించకుండా పెరిగిన కంపచెట్లు - జర్రావారిపల్లె పంచాయతీలో రోడ్ల దుస్థితి

వాల్మీకిపురం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఓ వైపున కంకర తేలిన రోడ్లు, మరో వైపున ప్రమాదాలకు నిలయమైన మలుపులు, రోడ్డు కన్పించకుండా ఏపుగా పెరిగిన కంప చెట్లు వెరసి గ్రామీణులు పడుతున్న ఇక్కట్లు చెప్పనలవికాదు. మండలంలోని గ్రామీణ ప్రాంత రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కాస్తంత అనుకూలంగా ఉండే రోడ్లు గుంతలమయమై నిత్యం వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళితే....

మర్రెడ్డిగారిపల్లె, ఈతచెట్లవారిపల్లె, జె.కొత్తపల్లె, మాదిగపల్లె, రెడ్డివారిపల్లె, చీమలబండవడ్డిపల్లె రోడ్లను పరిశీలిస్తే అడుగడుగునా గుంతలు పడి ప్రమాదకరంగా తయారయ్యాయి. సుమారు 2 వేలకు పైగా జనాభా ఉండే గ్రామీణ పరిసరాల్లో పదేళ్ల కిందట వేసిన రోడ్లు నేడు కంకర తేలి నిత్యం వాహనాలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. గుర్రంకొండ రోడ్డు నుంచి తమ పల్లెలకు చేరుకునేందుకు గుంతలమయమైన రోడ్లతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఉన్న కాస్తంత రోడ్డుకు కంపచెట్లు, ముళ్లపొదలు పెరిగి కనీసం ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించేందుకు చిన్నపాటి మలుపుల్లో ప్రజల అవస్థలు వర్ణనాతీతమనే చెప్పాలి.

పేరుకు రోడ్లు ఉన్నాయనుకున్నా అత్యవసర సమయంలో ఈ ప్రాంతాల గుండా వెళ్లాల్సి వస్తే ఎక్కడ ఏ ప్రమాదానికి గురికావాల్సి వస్తుందో అన్న భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై జిల్లా అధికారులకు సైతం స్పందనలో ఫిర్యాదు చేశామని ఇప్పటి దాకా పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. నిత్యం కూలి పనులు, వ్యవసాయ పొలాలకు వెళ్లి పనులు చేసు కుంటూ జీవనం సాగించే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేరా అంటూ ప్రశ్నిస్తున్నారు.

ఆర్ అండ్‌బీ అధికారులు ఇకనైనా గ్రామీణ రోడ్లను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని, నామ మాత్రంగా ప్యాచ్‌లు వేసి సరిపెట్టుకోకుండా గ్రామీణ రోడ్లను పూర్తిస్థాయిలో మెరుగులు దిద్దేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుకుంటున్నారు.

సమష్టి కృషితో అభివృద్ధి చేద్దాం

కురబలకోట, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితో అభివృద్ధిని సాధిద్దామని ఎంపీపీ భూదేవి, ఎంపీడీఓ గంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండలాభివృద్ధిని సాధిద్దామన్నారు. ఎంఈఓ ద్వారకనాథ్, జడ్పీటీసీ బి.జ్యోతి, సర్పంచ్ పి.విశ్వ నాథరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీటీసీలు రవీంద్రారెడ్డి, అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదర్శ గురుకుల పాలిటెక్నిక్, మదనపల్లి, అన్నమయ్య జిల్లా

SHORT RE TENDER NOTICE

ప్రభుత్వ ఆదర్శ గురుకుల పాలిటెక్నిక్, మదనపల్లి, అన్నమయ్య జిల్లా హాస్టల్ విద్యార్థుల కొరకు 2025-26 సంవత్సరానికీ కావలసిన కిరాణా సరుకులు, బియ్యము కొరకు PAN, GCST, లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు కలిగినవారు విడివిడిగా సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఇన్కమ్ టాక్స్ రిటర్న్ కలిగి ఉండవలయును. గత సంవత్సరంలో సేల్స్ టాక్స్, ఇన్కమ్ టాక్స్, బకాయిలు లేవని క్లియరెన్స్ సర్టిఫికేట్ టెండర్ ఫారం వెంట జతపరిచివలయను. టెండర్ ఫారం ఖరీదు కిరణా సరుకులు మరియు బియ్యము కు రూ.1000/-.రూపంలో చేలించి 13.10.2025 నుండి 17.10.2025, 4.00 pm వరకు అన్నీ పనిదినములలో పొందవచ్చును. సీల్డ్ టెండర్లను 18.10. 2025వ తేదిన 10.00 గంటలలోపు కళాశాలలో ఉంచిన టెండర్ బాక్సుందు వేయవలయును. సీలు వేయబడిన టెండర్లను 18.10.2025వ తేదిన 11.00 గంటలకు టెండర్ దారుల సమక్షంలో తేరవబడును. టెండర్ దారులు తప్పనిసరిగా వారి వారి సరుకులు నమునళ్ళతో (Samples) హాజరు కవలయను. ఏవిధమైన నోటీసు, ఏ కారణం లేకుండా ఏ ఒక్క టెండర్ మరియు అన్నీ టెండర్లు అంగీకరించుటకు, రదు చేయుటకు, టెండర్ వాయుదా వేయుటకు అన్నీ హక్కులు ప్రధానచార్యులు వారు కలిగి ఉన్నారు. ఇంకనూ పూర్తి వివరాలకు కళాశాల ప్రధానచార్యులు వారిని సంప్రదించగలరు.

Sd/- PRINCIPAL
G.M.R.POLYTECHNIC
Madanapalle.

Dt.10-10-2025.
9912342073 (Warden), 8179462810(OS)

జీఎస్టీ 2.0తో గృహోపకరణాల ధరల తగ్గింపు



పీలేరులో అవగాహన కల్పిస్తున్న అధికారులు, వ్యాపారులు

పీలేరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కేంద్రం జీఎస్టీ 2.0 ద్వారా గృహోపకరణాల ధరలు తగ్గాయని జీఎస్టీ జిల్లా నోడల్ అధికారి, డిప్యూటీ కమిషనర్ సునీత పేర్కొన్నారు. వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పీలేరులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహనలో ఆమె మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మెషీన్స్, టీవీలు, ఓవెన్, మరికొన్ని ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గి సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహాయ కమిషనర్ చిరంజీవి, మండల జీఎస్టీ అధికారి శివయ్య కరపత్రాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాపారులు వాసవీ రవి, అరవింద్, జనార్దన్ రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



నిమ్మనపల్లిలో జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ రమేష్ తదితరులు

నిమ్మనపల్లి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై భారం పడకుండా జీఎస్టీని తగ్గించినట్లు ఎంపీడీఓ రమేష్ పేర్కొన్నారు. జీఎస్టీ ద్వారా తగ్గిన వస్తువుల ధరల నమూనాను ముద్రించి వాటిని ప్రజలకు పంచుతూ అవగాహన కల్పించారు. తగ్గిన వస్తువు ధరను షాపుల మందర డిస్‌ప్లే చేయాలని తెలిపారు. రేట్లు తగ్గించకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యాపారులను హెచ్చరించారు. డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

అవగాహన అవసరం

పెద్దతిప్పసముద్రం అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పొంది లబ్ధిపొందాలని ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్ ప్రజలకు పిలుపు నిచ్చారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పీటీఎంలోని ఓహార్డ్‌వేర్ దుకాణం వద్ద జీఎస్టీపై అవగాహన చేపట్టారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈఓపీఆర్డీ మోహన్‌ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి షబీనా, కుమ్మర వారిపల్లె రాజేష్, ఆర్‌డబ్ల్యూఎస్ బోర్ మెకానిక్ చంద్ర, పోస్ట్ నరసింహులు, గుప్త, నారాయణ, బావాజాన్, పెద్దన్న, చంద్రారెడ్డి, కార్యం శంకర పాల్గొన్నారు.

నేడు పాక్షికంగా పవర్ హాలిడే

కలికిరి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ డిస్ట్రిబూటరీ వ్యవస్థల్లో సాంకేతిక మరమ్మతులు, నిర్వహణల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా వుండదని ఏపీఎస్పీడీసీఎల్ కలికిరి డీఈఈ శివయ్య, ఏఈఈ ముజిబుర్ రహ్మాన్ పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల విద్యుత్ సరఫరా వుండదన్నారు. కలకడ, కలికిరి మండలాలు సహా ఎర్రకోటపల్లె సబ్ స్టేషన్ పరిధిలో అంతరాయం వుంటుందని, వినియోగదారులు సహకరించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

వాల్మీకిపురంలో నేడు...

వాల్మీకిపురం/పీలేరు రూరల్/మదనపల్లె టౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం మండల వ్యాప్తంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్ పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

- పీలేరు పట్టణంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ ట్రాన్స్‌కో ఏఈ ఖాదర్ ఇలాహీ తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు నిమిత్తం సరఫరా కట్ చేస్తామన్నారు.
- మదనపల్లె పట్టణం, సీటీఎం, కొత్తవారిపల్లె పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందని ఎస్పీడీసీఎల్ ఏడీఈ హరికుమార్ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యా హ్నం వరకు విద్యుత్ సరఫరా వుండదన్నారు.

కోర్టులో గంగమ్మకు విశేష పూజలు

మదనపల్లె అర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కోర్టులో గంగమ్మకు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో ఆలయం చేరుకుని చీర, జాకెట్లు, గాజులు, పసుపు, కుంకుమ, పొంగళ్లు నైవేద్యంగా సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పెరవలి వేణుగోపాల్‌నాయుడు, కార్యదర్శి మార్పూరి ప్రభాకర్ నాయుడు, ఉపాధ్యక్షుడు కరుణాకర్ నాయుడు ట్రెజరర్ మార్పూరి మహేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



క్రైమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సీఐ రాఘవరెడ్డి

వాల్మీకిపురం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): విధుల్లో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని వాల్మీకిపురం సీఐ రాఘవరెడ్డి పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ కేసులపై దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల పరిధిలో నిత్యం వాహనాల తనిఖీ చేపట్టాలని, అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌ఐలు చంద్రశేఖర్, రఘురాం, ఏఎస్‌ఐ గోపాల్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

పాత ధరలకే విక్రయిస్తున్నారని ఫిర్యాదు

మదనపల్లె టౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఔషధాలపై జీఎస్టీ తగ్గించినా దుకాణ యజమానులు పాత ధరలకే విక్రయిస్తున్నారని బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ వాణిజ్య పన్నులశాఖ ఏసీ చిరంజీవికి ఫిర్యాదు చేశారు. వాణిజ్య పన్నులశాఖ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. జీఎస్టీ 2.0 ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు ఉపయోగించే ఔషధాలకు జీఎస్టీని 0 శాతానికి తగ్గించినా, మదనపల్లెలో దుకాణ దారులు పాత ధరలకే విక్రయిస్తున్నారని ఆరోపించారు. బీవైఎస్ నేతలు జిలానిబాషా, శశికుమార్, ఆది, లోకేశ్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

నిమ్మనపల్లి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల్లో వాహన దారులు అవగాహన కలిగివుండాలని సీఐ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన ఆయన మాట్లాడుతూ వాహనదారుల్లో అవగాహన లేక నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు మొత్తం గుంతలు పడడంతో ప్రమాదాలు నివారించేందుకు నిదానంగా వెళ్లాలని సూచించారు. రోడ్డు మలువుల వద్ద పెరిగిన చెట్లను తొలగించి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నిమ్మనపల్లికు కొత్తగా వచ్చిన పీఎస్‌ఐ శ్రీప్రియ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌ఐ తిప్పేస్వామి పాల్గొన్నారు.

కువైట్‌లో ఎమ్మెల్యేని కలిసిన ఎన్ఆర్ఐ టీడీపీ నేత



తంబళ్లపల్లె, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): కువైట్ పర్యటనకు వెళ్లిన మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషను ఎన్ఆర్ఐ టీడీపీ పాలఏకిరి సంఘం కువైట్ అధ్యక్షుడు కొండామర్రి శ్రీహరి నాయుడు కలిశారు. తంబళ్లపల్లె మండలం మర్రిమాకులపల్లె వాసి శ్రీహరి రెండేళ్ల కిందట ఉద్యోగ రీత్యా కువైట్‌కు వెళ్లి స్థిరపడ్డారు. ఈక్రమంలో అక్కడ ఎన్ఆర్ఐ టీడీపీ పాలఏకిరి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన శుక్రవారం కువైట్‌లోని మాల్యాకు వచ్చిన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కువైట్‌లో తెలుగు వారి పరిస్థితులు, పార్టీ గురించి ఎమ్మెల్యే ఆరాతీశారు. జిల్లాలో టీడీపీ బలోపేతానికి ఎన్ఆర్‌లు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని శ్రీహరి అన్నారు.

బెస్తలను ఆర్థికంగా ఆదుకోవాలి



జగన్‌మోహన్‌రాజుకు వినతి పత్రం ఇస్తున్న బెస్త సంఘం నేతలు

మదనపల్లె టౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలో బెస్తలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా బెస్త సాధికార కమిటీ అధ్యక్షుడు ముంబై దుర్గాప్రసాద్ విన్నవించారు. శుక్రవారం టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజుకు బెస్త సంఘాల నేతలు వినతి పత్రం అందజేశారు. బెస్త కార్పొరేషన్ ద్వారా మరిన్ని రుణాలు మంజూరు చేయాలని, సబ్సిడీ పనిముట్లు అందజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బెస్తలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. బెస్త సాధికార కమిటీలో విధేయతకు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం నేతలు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం



మదనపల్లి అర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): భార్య గొడవ పడిందని శంగాచారి ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే... వాయల్పాడు వాసి కృష్ణమాచారి కుమారుడు శంగాచారి బెంగళూరులో ఉంటూ బంగారు షాపులో పనికి వెళ్తుంటాడు. గురువారం రాత్రి తన భార్య శశికళతో కలిసి మదనపల్లి రామారావు కాలనీలో ఉన్న అక్క శోభారాణి ఇంటికి వచ్చారు. భార్య గొడవ చేయడంతో కోపంతో చాకుతో చేతిపై కోసుకుని, శివాలయం సమీపంలో పాడుబడిన బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు కేకలు వేస్తుండగా అటుగా వెళుతున్న పోలీసులు గమనించి బాధితుడిని బావిలో నుంచి పైకి లాగి మదనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితునికి ఇద్దరు కుమారులున్నారు. వన్‌టౌన్ సీఐ మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధికి గురువులే మూలం

రామసముద్రం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఉన్నత స్థితికి చేరుకున్న ప్రతి వ్యక్తి అభివృద్ధికీ గురువులే కారకులని ఆయూబ్‌ఖాన్ అన్నారు. కేసీపల్లె జడ్పీహైస్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన దామోదరాన్ని ఎస్టీయూ నేతలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునస్వామినాయక్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ మస్తాన్‌బీ, ఉపాధ్యాయ పెన్షన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంగారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీరాములురెడ్డి, చలపతి, అశ్వత్థనారాయణ, పరిమళ, ఉపాధ్యాయులు శ్రీనాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి : ఏపీఓ

పీలేరు రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకంలో శ్రామికుల జాబ్‌కార్డు ఈకేవైసీ చేసుకోవాలని ఏపీఓ అశోక్‌రెడ్డి తెలిపారు. జాబ్ కార్డులో ఎంత మంది పేర్లు ఉంటే అందరూ తప్పక ఈకేవైసీ చేయించుకోవాలని, లేనిపక్షంలో జాబ్ కార్డు వాడుకలో ఉండదని, పనులకు అనర్హులౌతారన్నారు. జాబ్ కార్డు ఉన్న వారు ఎక్కడున్నా వెంటనే సొంత ఊర్లకు వచ్చి ఫీల్డ్ అసిస్టెంట్లచే ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు.

PUBLIC NOTICE

Under instructions from my client The Branch Manager, M/S Shriram Finance Ltd, B- Kothakota Branch, issue the Trade Loan Sri. G.T. Ramachandra S/o G.Thimma Reddy residing at Ragimakulapalli, Yanamalapadi, Chinthamani Taluk, Karnataka State. BY keeping of her property more fully described here under are security by way of Regd, Mortgage as such if anybody have any claims, charges, mortgages, sale agreements, Court attachments etc. Shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind on my client in this regard.

SCHEDULE: Chittoor (now Annamayya) District, B-Kothakota Sub-District, B-Kothakota Mandal, B-Kothakota Gramam and Grama Panchayat, Beerangi road main, S.No.253-1A paiki vacant site.

Bounded on: East:- Beerangi Road, West:- Site belongs to L.Abdul Hai Khan and others, North:- Site belongs to Lakshmi, South:- Site belongs to L.Abdul Hai Khan and others.

With in this area measuring East-West both side 45 feet or 13.72 meters, North-South, both site 20 feet or 6.10 meters, in total area 100 Square yards site.

G. JANARDHANA REDDY, B.A.,B.L.,
Advocate, Madanapalle

PUBLIC NOTICE

Under instructions from my client The Branch Manager, M/S Shriram Finance Ltd, B.Kothakota Branch, issue the Trade Loan Smt. G.Swetha, W/o G.Suresh residing at D.No.21- 122-2. Aletipalle, B-Kothakota H/O,B-Kothakota Mandal, Annamayya District, BY keeping of her property more fully described here under are security by way of Regd. Mortgage as such if anybody have any claims, charges, mortgages, sale agreements, Court attachments etc. Shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Chittoor (now Annamayya) District, B-Kothakota Sub-District, B-Kothakota Mandal, B- Kothakota Grama Panchayat now B-Kothakota Nagara Panchayat), B-Kothakota Gramam, Aletipalle, Ward-21, S.No.1829-A, 300.66 Square yards site and in house D.No.21-122-2, Assessment No.1189007919.

Bounded on:- East:- Site belongs to Narasimhulu, West:- Site belongs to Y.Venkatramana, North:- 16 feet width road, South:- Land belongs to E.Rama.

With is this boundaries measuring East to West by: 66 feet or 20.13 meters, North to South by: 41 feet or 12.50 meters, in total area 300.66 Square yards site and in contracted house.

G. JANARDHANA REDDY, B.A.,B.L.,
Advocate, Madanapalle

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ! మా బ్యాంకు నందు సుబ్బారెడ్డి గారి వెంకటరెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి గారి రామిరెడ్డి కలికిరి గ్రామము, కలికిరి మండలం, అన్నమయ్యజిల్లా అనువారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని తనఖాయుంచి ఋణము పొందుటకు ఇండియన్ బ్యాంక్, విద్యానగర్ బ్రాంచ్, తిరుపతి నందు దస్తావేజులు సమర్పించియున్నారు. సదరు పత్రములలో ఒరిజినల్ పత్రము 428/2015, తేది : 22-05-2015 అను పత్రము దారిపోయినది. సదరు పత్రము గురించి బెంగుళూరు సిటి పోలీస్ నందు 04-10-2025 సదరు సుబ్బారెడ్డిగారి వెంకటరెడ్డి గారు ఫిర్యాదుచేయగా సదరు పోలీసువారు, సదరు పత్రము దొరకలేదని నాన్ ట్రేసబుల్ సర్టిఫికేట్ జారీ చేసియున్నారు. సదరు పత్రము ద్వారా సుబ్బారెడ్డిగారి వెంకటరెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి రామిరెడ్డి అనువారు డాక్యుమెంటు నెం. 428/2015 నకలు కాపీయుంచి ఋణము పొందుతున్నారు. సదరు నకలుకాపీ తీసుకొని లోను మంజూరు చేయుటలో ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులులోగా క్రింది అడ్రస్సుకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. బ్రాంచ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, విద్యానగర్ బ్రాంచ్, తిరుపతి.

SCHEDULE OF THE PROPERTY

Annamayya District, Kalikiri Sub-District, Kalikiri Mandal, Kalikiri Grama Panchayath, Survey No.67, Kalikiri Village Accounts, Ward No. 1, Kothapeta Street, nearer to D.No. 1-9, Shaik Mohammed Rafi got the property through Registered Partition Deed No.781/2010 and Subbareddygari Venkata Reddy got through Registered Sale Deed Doc.No. 1606/2011 and the site measuring East to West 106 feet or 32.320 mts and North to South 41 3/4 feet or 12.734 mts, and measuring 4425.5 sq.feet or 491.72 sq.yards of site is within the following boundaries: East : Site of Gandla Venkatappa, West : 3 feet wide road from North to South, North : Site of Shaik Abdul Khader, South : 16 feet wide road.

J. YASODARA VARMA, BA, LLB
Advocate, Flat No.502, Tirumala Towers New Indira Nagar, Near SGS Arts College, TIRUPATI, **Cell: 9177154117**





